ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 03, డిసెంబర్ 2022 16 పేజీలు



16లో...

## ఆస్పత్రులు శుభ్రంగా ఉంచాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్

# అపచారం.. అపచారం..

## హవ్వ.. మరుగు దొడ్ల వద్ద హంస వాహనం

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీ సీతారాముల సాక్షిగా భద్రాద్రిలో అపచారం చోటు చేసుకుంది. నిర్లక్ష్యమే నివ్వెరపోయేలా దేవస్థానం అధికారుల పర్యవేక్షణలోపం మరోమారు బట్టబయలైంది. సాక్షాత్తు శ్రీరామచంద్రుడు ఊరేగే హంస వాహనం మరుగుదొడ్ల వద్ద దర్శనమివ్వడం భక్తులను కలచివేసింది. మరుగు దొడ్లకు వాడే మోటార్‌తోనే హంస వాహనానికి సంబంధించిన గోపురాలను శుద్ధి చేయడం రామభక్తులకు తీరని వేదనను మిగిల్చింది. హంస వాహనం సామాగ్రిని గోదావరిలో శుద్ధి చేయడం అనవాయితీగా వస్తుండగా సదరు కాంట్రాక్టర్ మరుగుదొడ్ల వద్దే ఈ కార్యక్రమం చేపట్టడం పట్టు తప్పిన దేవస్థానం పాలనకు నిలువెత్తు నిదర్శనమవుతుంది.





2 లో..

- ఆ నీళ్లతోనే వాహన శుద్ధట
- గుత్తేదారు చేష్టలతో భక్తుల దిగ్భ్రాంతి
- భక్తుల మనోభావాలతో అధికారుల ఆటలు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : విశ్వహిందూ పరిషత్



16లో...

## కాలగర్భంలో నావిగేషన్ కెనాల్

-కనుమరుగు అవుతున్న బ్రిటీష్ కాలం నాటి నావిగేషన్ కెనాల్
-నాడు కర్రతెప్పలు, లాంఛీలతో సందడిగా కాలువ
-అన్యాక్రాంతమవుతున్న ఇరిగేషన్ భూములు
-పూర్వవైభవం సంతరించుకునేనా ...?

నాడు బ్రిటీష్ కాలంలో ఇంజనీరింగ్ పనితనానికి నిదర్శనంగా నిలిచిన దుమ్ముగూడెం వద్ద ఉన్న నావిగేషన్ కెనాల్ కాలగర్భంలో కలిసి కనుమరుగు అవుతుంది. ఆ నావిగేషన్ కెనాల్ ద్వారా గతంలో కర్రతెప్పలు, లాంచీలు తిరుగుతూ సందడి వాతావరణం ఉండేది. కాలక్రమేణా ఇరిగేషన్ శాఖ అధికారులు నావిగేషన్ కెనాల్ నిర్వహణపై శ్రద్ధ చూపకపోవడంతో బ్రిటీష్ కాలంనాటి నావిగేషన్ కెనాల్ కనుమరుగు అవుతుంది.

2 లో..



# అప్పుల ఊబిలో.. సర్పంచ్‌లు

**మణుగూరు రూరల్, ప్రభాతవార్త:** గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా జనం వెళ్లేది సర్పంచ్ దగ్గరికే.. జనం అవసరాలను తీరాలన్నా, ప్రగతి బాటలు వేయాలన్నా సర్పంచ్‌లదే కీలక భూమిక..అలాంటి సర్పంచ్‌లు గ్రామ పంచాయతీలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక అప్పుల ఊబిలో చిక్కుకొని కక్కలేక.. మింగలేక నరక యాతన పడుతున్నారు.

- పనులు చేసినా పైసలు ఇవ్వడం లేదు..
- బిల్లులు రాక సర్పంచ్‌ల అవస్థలు
- నాలుగు నెలలుగా జీతాల్లేవ్..

# అపచారం.. అపచారం

(మొదటి పేజీ తరువాయి..)

దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఎట్టకేలకు ఘనంగా వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు (ముక్కోటి) జరపాలని ప్రభుత్వం వేగవంతంగా పనులు నిర్వహిస్తుంది. గత మూడు సంవత్సరాలు కరోనా కారణంగా దేవాలయం ప్రాంగణంలోనే అంతరంగీకంగా కార్యక్రమాలు నిరాడంబరంగా నిర్వహించడంతో వైకుంఠ ఏకాదశి రోజు భక్తులకు స్వామి దర్శనం లభించలేదు. కానీ ఈ సంవత్సరం పూర్తిగా కరోనా మహమ్మారి నుండి ప్రజలకు విముక్తి కలగడంతో జనవరి 01,2023న గోదావరిలో సీతా సమేతంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం నిర్వహించడం మరుసటి రోజు అనగా 2వ తేదీన ఉదయం 4 గంటలకు ఉత్తరద్వార దర్శనం నిర్వహిస్తారు. వీటికి సంబంధించిన పనులు ఇప్పటికే మొదలై కొన్ని పూర్తి కావస్తుండగా మరికొన్ని మొదలు కావాల్సి ఉంది. ఈ నెల 23 నుండి వచ్చే సంవత్సరం జనవరి 12వ తేదీ వరకు ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. ఇందుకు గాను రూ.1.25 కోట్ల బడ్జెట్‌తో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘకాలం తరువాత భక్తుల సమక్షంలో ముక్కోటి ఉత్సవాలు జరుగుతుండడంతో భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని, దీనికి తగ్గట్టుగా భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడానికి, రామాలయం మరియు పరిసర ప్రాంతాలను సౌందర్యంగా తీర్చి దిద్దడానికి దేవస్థానం అధికారులు ఇంజనీరింగ్ విభాగానికి రూ.60లక్షలను కేటాయించారు. అంతేకాకుండా వివిధ విభాగాలలో పనులు నిర్వహించడానికి 14 పనులకు రూ.75.99లక్షలతో టెండర్‌లకు ఆహ్వానం పలకగా 12 పనులకు గాను రూ.53,01,779లకు గాను టెండర్లు ఖరారయ్యాయి. వీటిలో భాగంగా దేవాలయంనకు రంగులు వేయడానికి రూ.8.65 లక్షలు, కరకట్ట, గోదావరి పరిసర ప్రాంతాలలో ఏర్పాట్లకు రూ.8.65 లక్షలు, అర్చిలకు రంగులు వేయడానికి 8.83లక్షలు, వర్తశాల గోదావరి ఘాట్ ఏర్పాట్లకు రూ.6.61 లక్షలకు పనులు నిర్వహించడానికి టెండర్లు ఖరారు చేశారు. బాణాసంచా క్యాలెన్, సామ్యానాల ఏర్పాట్లకు సంబంధించిన టెండర్లు పూర్తి కావల్సి ఉంది. ఇందులో భాగంగా స్వామి వారు గోదావరి నదిలో హంసవాహనంపై ఊరేగుతుండగా వేలాది మంది భక్తులు కళ్లారా చూసి పరితపిస్తారు. అంత పవిత్రంగా నిర్వహించే తెప్పోత్సవంనకు ఉపయోగించే హంసవాహనం శుక్రవారం అపవిత్రం అవ్వడంపై రామభక్తులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.

**-రాముడి హంసవాహనం అపవిత్రం**

ముక్కోటి ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వం, దేవస్థానం అధికారులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే ఆలోచనలో భాగంగా ఇప్పటికే సారపాక, భద్రాచలంలో ఉన్న స్వాగత ఆర్చీలను సర్వసుందరంగా తీర్చిదిద్దగా దేవాలయంనకు పరిసర ప్రాంతాలలో ఉన్న ఆలయాలకు రంగులు వేయడం పూర్తి కావచ్చింది. అయితే శ్రీసీతారామచంద్రుల వారు సతీసమేతంగా పవిత్ర గోదావరి నదిలో హంసవాహనంపై తిరగడం ఆనవాయితీగా వస్తుంది. హంస వాహనంపై స్వామి వారు ఊరేగింపు తెప్పోత్సవంను వేలాది మంది భక్తులు చూసి తరిస్తారు. అంతటి పవిత్రమైన హంసవాహనాన్ని శుద్ధి చేసే కార్యక్రమం సంవత్సరం గోదావరి నది తీరంలో ఉంచి మోటార్‌ల ద్వారా నీటిని తరలించి శుద్ధి చేశారు. రాముడి వాహనంగా చూసే హంస వాహనంపై కూడా భక్తులు అపారమైన భక్తి ఉంటుంది. స్వయాన శ్రీసీతారామచంద్రస్వామి వారు ఊరేగే హంస వాహన శుద్ధి కార్యక్రమాన్ని ఎటువంటి అనుభవం లేని గుత్తేదారులకు దేవస్థాన అధికారులు కేటాయించారు. శుక్రవారం నాడు అట్టి హంసవాహన శకళాలను నిత్యం ప్రజలు తిరిగే "ప్రజా మరుగుదొడ్ల" ఉంచి అక్కడి మోటార్ నీళ్ళతో శుద్ధి చేస్తుండగా ఈ తతంగాన్ని చూసిన రామభక్తులు ఆగ్రహావేశాలతో రగిలిపోయారు. ఇంత తంతు జరుగుతున్నా దేవస్థాన అధికారులు తమకేమి పట్టనట్లు ప్రవర్తించడం శోచనీయం. హిందువుల ఆరాధ్యదైవం అయిన శ్రీరాముడి హంస వాహనం అపవిత్రం కావడంపై దేవస్థాన అధికారులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

**-ధనార్జన తప్ప .. భక్తి భావన ఎక్కడా ..?**

ఇటీవల కాలంలో దేవస్థాన అధికారులు నిర్ణయాలు, విధి నిర్వహణలు అనేక విమర్శలకు నిలయంగా మారుతున్నాయి. గతంలో జరిగిన సంఘటనలతో తూ .. తూ .. మంత్రంగా చర్యలు తీసుకున్న దేవస్థానం ఈవో శివాజీ దేవస్థానం ఉద్యోగులపై పూర్తిగా నియంత్రణ కోల్పోయాడని విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా అటు భద్రాచలం పవిత్ర గోదావరి నదీ తీరంలో భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా దేవస్థాన అధికారులు చేతులెత్తేసారనే విమర్శలు వినిపిస్తుండగా ఇటు శుక్రవారం జరిగిన సంఘటన దేవస్థాన అధికారుల పనితీరుకు నిదర్శనం. ఇక్కడ పనిచేసే అధికారులు ధనార్జనే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నారనే తప్ప భక్తిభావన కొరవడిందని రామభక్తులు ఆరోపిస్తున్నారు. దేవుడి ఆదాయానికి గండి కొడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న ఈవో కనీసం రామాలయ పవిత్రతను కాపాడడంలో కూడా పూర్తిగా విఫలం అవుతున్నారని భక్తులు విమర్శిస్తున్నారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగులకు, తాత్కాలిక ఉద్యోగులకు ధనార్జనే తప్ప భక్తి భావన పూర్తిగా కొరవడింది. ముక్కోటి ఉత్సవాల పనుల కోసం టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులకు రామాలయ పవిత్రతను తెలియజేయడంలోను, ఆధ్యాత్మికంగా పనులు నిర్వహించాలని అవగాహన కల్పించడంలోను దేవస్థాన అధికారులు పూర్తిగా విఫలమయ్యారని హంస వాహన ఘటన తెలియజేస్తుంది. ఇప్పటికైనా దేవస్థాన పవిత్రతను కాపాడడంలో ఇటు అధికారులు, అటు గుత్తేదారులు బాధ్యతగా మెలగాలని లేని పక్షంలో రామాలయ పవిత్రతను కాపాడడానికి పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని విశ్వహిందూ పరిషత్ హెచ్చరిస్తుంది. హంస వాహనాన్ని అపవిత్రం చేసిన గుత్తేదారుడిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి.

## అన్ని వర్గాల ప్రజలు యువత తమ ఓటును నమోదు చేసుకోవాలి



ప్రభాతవర్త ప్రతినిధి- హన్మకొండ

అన్ని వర్గాల ప్రజలు, యువత తమ ఓటును నమోదు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు, యువజన స్వచ్ఛంద స్వయం సహాయక సంఘ ప్రతినిధులు ఓటరుగా నమోదు చేసుకొని వారిని గుర్తించి నమోదు చేయుటకు సహకరించాలన్నారు. వైబ్‌సైట్ ద్వారా, ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఫారం ఆరు నింపి కొత్త ఓటరుగా నమోదు, 6బి తో ఆధార్ లింక్ చేసుకోవాలన్నారు. ఫారం 8 నింపి ఓటరు కార్డులో మార్పులు, సవరణ చేసుకోవాలన్నారు. చేర్పులు, మార్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులు అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలపాలన్నారు. ఓటరు నమోదు, అభ్యంతరాలను డిసెంబర్ 26లోగా పరిశీలన చేయాలన్నారు. ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు.

## అప్పుల ఊబిలో సర్పంచ్‌లు..

(మొదటి పేజీ తరువాయి..)

పల్లె ప్రగతిలో భాగంగా ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు,చెత్తను వేరు చేసే షెడ్లు,డంపింగ్ యార్డులు,హరితహారం,ప్రకృతి వనాలు,ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. చాలా గ్రామాల్లో సర్పంచ్‌లే ముందుండి అభివృద్ధి పనులు పూర్తి చేయించారు. ముందుగా నిధులు రాకపోయినా..అధికారులు పనులు చేయాలని ఒత్తిడి,గత్యంతరం లేక అప్పులు చేసి ఉన్న పొలాన్ని,బంగారాన్ని తాకట్టు పెట్టి అభివృద్ధి పనులు చేస్తున్నామని నెలల తరబడి పంచాయతీలకు నిధులు రాకపోవడంతో వడ్డీలకు,వడ్డీలు చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడిందని మండల సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గత నాలుగు నెలల నుండి నిధులు మంజూరు చేయకపోవడంతో చేసిన పనులకు బిల్లులు రాక కనీసం సిబ్బందికి కూడ జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని ఇంకా ఎన్ని రోజులు పంచాయతీలను సొంత డబ్బులతో నిర్వహించాలని సర్పంచ్‌లు వాపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే మంజూరు చేయడంతో పాటు గతంలో ఉన్న బకాయిలను సైతం చెల్లించి గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో కొనసాగేలాగ చూడాలని అలాగే నాలుగు నెలల జీతాలను వెంటనే అందించి ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కించాలని పలువురు ప్రభుత్వాలను కోరుతున్నారు.

## ప్రజా గ్రంథాలయంలో జిల్లా స్థాయి పోటీలు



భీమదేవరపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో ఉపన్యాస వ్యాసరచన క్విజ్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 9న కోదారు రాజయ్య స్మారకార్థం 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు జూనియర్‌గా ఇంటర్మీడియట్ నుంచి ఆ పై స్థాయి విద్యార్థులు కలిగిన వారు సీనియర్స్ విభాగాలుగా విభజించి జూనియర్స్ వ్యాసరచన పోటీలో సైబర్ క్రైమ్ సేఫ్టీ మెజర్ అనే కథనం మీద సీనియర్స్ విభాగం చెందిన విద్యార్థులు ప్రజాస్వామ్యం ఓటు విలువ ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తామని ఉపన్యాస పోటీల్లో జూనియర్స్ విభాగానికి సినిమాలు క్రీడలు యువతపై ప్రభావం సీనియర్స్ విద్యార్థులు భారత రాజ్యాంగం రాజ్యాంగ మూలాలు రాజ్యాంగం పరిరక్షణ పౌరుల పాత్ర, ఉదయం 11.30 గంటల నుంచి 3 గంటల వరకు నిర్వహిస్తామని అనంతరం సీనియర్స్ విభాగం నుంచి నలుగురు జూనియర్స్ విభాగం నుంచి నలుగురు గ్రూపులుగా ఏర్పడి క్విజ్ పోటీలు నిర్వహిస్తామని అనంతరం ప్రథమ ద్వితీయ బహుమతులతో పాటు జ్ఞాపకం చేయబడునని ప్రజా గ్రంథాలయ నిర్వాహకులు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

భీమదేవరపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



భీమదేవరపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ చేతుల మీదుగా ముల్కనూర్ వంగర మాణిక్యాపూర్ గ్రామాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు రూ. 1 లక్ష 92వేల లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు అధ్యక్షులు పరిపుద్దీన్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య కంద సుధాకర్ శ్రీనివాస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పురుగుల అన్నం తినలేం..

### వార్డెన్, వర్కర్ వేధింపులు ఎక్కువైనయ్...

### ఆదర్శ పాఠశాల బాలికల వసతీగృహం ఎదుట విద్యార్థుల నిరసన.

పర్వతగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

పురుగుల అన్నం తినలేకపోతున్నామంటూ శుక్రవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం ఎదుట విద్యార్థులు ఆందోళనకు దిగారు.విద్యార్థులు ఆ ందోళనను విరమించకుండా డీఈవో రావాలంటూ పురుగుల అన్నం తినలేక కడుపు మాడ్చుకుంటున్నామని రోదిస్తున్నారు.



# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*
రాజేశ్వరపురం గ్రామం లోని ఎన్ఎస్పి కాలువ బ్రిడ్జి వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగు ్గరికి తీవ్రంగా గాయాలైనాయి. గాయపడిన వారిలో బాలుడి పరిస్థితి తీవ్ర విషమంగా ఉంది. భాదితుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలంలోని చౌటపల్లి గ్రామంకు చెందిన నందిపాటి వీరబాబు, సుకన్య, కుమారుడు వేణులతో కల్సి మోటార్ సైకిల్ పై కొరట్లగూడెం గ్రామంలో జరిగిన ఒక

ఫంక్షన్‌కు హాజరైనారు. ఫంక్షన్ అనంతరం తిరిగి వారు స్వగ్రామమైన చౌటపల్లికి మోటార్ సైకిల్ పై వెళ్తుండగా మార్గమద్యం లోని రాజేశ్వరపురం గ్రామం వద్ద ఎదురుగా వచ్చిన



చెరకు ట్రాక్టర్ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రంగా గాయాలైనాయి. గాయపడిన ముగ్గురిని



108 అంబెలెన్స్ వాహనంలో ఖమ్మం లోని ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. గాయపడిన వారిలో కుమారుడు వేణు పరిస్థితి తీవ్ర విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదం విషయం తెల్సిన వెంటనే నేలకొండపలి ్ల పోలీసులు సంఘటనా స్దలంకు చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

# పేదలకు వరం సీఎం సహాయ నిధి

## ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండీ

*సత్తుపల్లి, డిసెంబర్ 02 , ప్రభాతవార్త:*
గ్రామ మరియు పట్టణ ప్రాంతాలలో నివశిస్తున్నటువంటి వారికి వివిధ రకాల వ్యాదుల భారిన పడి కార్పొరేట్ వైద్యశాలలో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిందన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. వేంసూరు మండలంలోని దుద్దుపూడి, వెంకటాపురం, కందుకూరు, భరణిపాడు, కేజీ మల్లెల, జయలక్ష్మీపురం తదితర గ్రామాలలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి పేదల కోసం ప్రవేశపెట్టిన ఈ సంక్షేమ పథకాలు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికీ అందే విధంగా కృషి చేసే ఏకైక ప్రభుత్వం అని ఆయన అన్నారు. వివిధ రకాల వ్యాధులు సోకిన వారు, పలు ప్రమాదాలకు గురై వైద్య చికిత్స పొంది ఆర్దిక సహాయానికి ఎదురు చూస్తున్నటువంటి వారిని ఆయా గ్రామాలలోని పార్టీ ప్రజా



ప్రతినిధులు, కార్యకర్తలు గుర్తించి మా దృష్టికి తీసుకురావాలని అ టువంటి వారికి ప్రభుత్వం ద్వారా మంజూరు చేయిస్తామని అన్నారు. కళ్యాణ లక్ష్మీ పథకం మరియు షాదీ ముభారక్ పథకం కింద మం జూరైన చెక్కులను లబ్దిదారులకు ఇంటింటికి వెళ్లీ చెక్కులు ఇవ్వడంతో పాటు సొంత ఖర్చులతో ఆడపిల్లలకు చీరలు కూడా పంపిణీ చే యడం జరిగింది. పేద ప్రజల సంక్షేమం కోసం పాటు పడే ఈ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఈ సదర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రజలను కోరారు.

***మోటార్ సైకిళ్లపై సుడిగాలి పర్యటన :***
ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేంసూరు మండలంలోని కళ్యాణ లక్ష్మీ, షాదీముభారక్,
సీఎం సహాయ నిధి చెక్కులను మోటార్ సైకిళ్లపై తిరిగి ఆయా గ్రామాలలోని లబ్దిదారులకు



అందజేయడం జరిగింది. మండలంలో ముందుగా దుద్దుపూడి, కందుకూరు, భరణిపాడు, వెంకటాపురం, జయలక్ష్మీపురం, కేజీ మల్లేల తదితర గ్రామాలలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి పలువురు లబ్దిదారులను కలుసుకొని వారికి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంట ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ముజాహుద్దీన్, ఎండీఓ వీరేశం, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలవెంకటరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, సీఐ సీహెచ్.హనోక్, ఎస్ఐ నరేష్ అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు బ్రహ్మాచారికి పలువురి నివాళులు

*సత్తుపల్లి, డిసెంబర్ 02 , ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తొలిదశలో ఉద్యమానికి నాంది పలికిన చింతోజు బ్రహ్మాచారి (73) గుండె పోటుతో శుక్రవారం మృతి చెందారు. ఆయన మృత దేహాన్ని ఎమ్మెల్యే వెంకట వీరయ్య సందర్శించి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే సండ్రతో పాటు డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ అధ్యక్షుల చల్లగండ్ల కృష్ణయ్య, టౌన్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె. రఫీ, మల్లూరు అంకం రాజులు ఆయనకు నివాళులు అర్పించి తీవ్ర దిగ్భ్రాంతిని తెలిపారు. సత్తుపల్లి పట్టణంలోని కల్పతరువు రోడ్డులో నివాసముంటున్న బ్రహ్మాచారి తెలంగాణ రాష్ట్రం కోసం 1969 ఉధ్యమం చేసి ఆ నాడు మధిర జైలుకు వెళ్లిన ఏడుగురిలో ఒకరు బ్రహ్మాచారి. 1969 ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన సత్తుపల్లి సరిహద్దులలోని ఉధ్యమ కారులు మందపాటి



కృష్ణారెడ్డి, జక్కం మోహన్‌రావు, గుమ్మడిదల సుబ్బారావు, బొంతు వెంకటేశ్వరరావు పసతుల్లాలను ఆనాడు పోలీసులు అరెస్టు చేసి కల్లూరు, మధిర, ఖమ్మం పోలీస్ స్టేషన్‌లలో తిప్పి మధిర సబ్ జైలులో నిర్బందించారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన తొలి ఉధ్యమకారుడు బ్రమ్మాచారి మృతి వార్త తెలియగానే పలు పార్టీల నాయకులు, పలు స్వచ్ఛంధ సంస్థలకు చెందినవారు, వ్యాపారస్థులు ఆయన స్వగృహానికి వెళ్లి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ ఉధ్యమ జేఏసీ చైర్మన్ చిత్తులూరి ప్రసాద్, మమతా మెడికల్ కళాశాల డైరెక్టర్ కొత్తూరు ప్రభాకర్‌రావు, లయన్స్‌క్లబ్ పాస్ట్ గవర్నర్ ధార కృష్ణారావు, మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, సుభాష్ యువజన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీఎల్. ప్రసాద్, బొంతు కృష్ణారావు, తొలి దశ ఉధ్యమకారులు బొంతు వెంకటేశ్వరరావు, కంచర్ల బాబూరావు, టీపీసీసీ అ ధికార ప్రతినిధి మానవతారాయ్, మాజీ ఎంపీ టీసీ ఐ. కృష్ణలు ఉన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మాచారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అయ్యప్పలకు డాక్టర్ రాంప్రసాద్ అన్నదానం

**కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** క్లా షిర్డీ సాయిబాబా ఆలయంలో మొంగ్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఆద్య మల్టీ స్పెషాల్టి హాస్పిటల్ అధినేత డాక్టర్ నారగాని రాంప్రసాద్ (ఎండి) జనరల్ మెడిసిన్ అన్నదానం, పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి జనార్దన్ గురుస్వామి, ఆరుద్ర బ్రహ్మం గురుస్వామి, అజ్మీరా రమే ష్‌నాయక్ గురుస్వామి, బందర్ గురుస్వామి, మహేందర్ గురుస్వామి, మొంగ్రు మురళి గురుస్వామి, వెంకట్ స్వామి, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పెద్దపులి కాదు అడవి పంది





*గుండాల, డిసెంబరు 2 ప్రభాతవార్త :*
మండలంలోని లింగగూడెం అటవీప్రాతంలో పెద్దపులి ఈ నెల 1న సంచరిస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు ఫారెస్ట్ అధికార్లకు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన ఫారెస్ట్ సిబ్బంది శుక్రవారం ఆ ప్రాతానికి వెళ్ళి ఆ అడుగులను పరిశీలించి పెద్దపులి అడుగులు కావని అడవిపంది అడుగులని తెలిపారు. కొంత మంది ఆ ప్రాతంలో పశువులను మేపుతుండగా ఒక్కసాగిగా అవి బెదరడంతో పెద్దపులి అనే భయంతో పరుగులుతీసారు. ఇటీవల అనేక ప్రాంతాల్లో పెద్దపులులు, చిరుతలు సంచరిస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపధ్యంలో గత యేడాది ఈ ప్రాతంలో పులి సంచిరించడంతో పెద్దపులే అనుకొని భయంతో పరుగులు తీసారు. ఆ అడుగుజాడలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పులికాదు అడవి పంది అడుగులని తేల్చిచెప్పడంతో ప్రజలు ఊపిరిపీల్చు కున్నారు.

## ఎంబిబిఎస్‌లో ఫ్రీ సీటును సాధించిన నిఖిత

*కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*



రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని హరిచంద్రపురంకు చెందిన ఆంగోత్ శ్రీనివాసరావు, రాణిల కుమార్తె నిఖిత ఎంబిబిఎస్‌లో ఫ్రీ సీటును సాధించింది. నిఖిత 1 నుంచి 10వ తరగతి వరకు ఖమ్మం కేంద్ర విద్యాలయంలో చదివింది. చదువుతూనే స్పోర్ట్స్ లో ఎన్నో బహుమతులు ప్రశంస పత్రాలు సాధించిన ఆమె రోప్ స్కిప్పింగ్‌లో రాజస్దాన్, గోవా, హైదరాబాద్, ఒడిస్సా, జాతీయ స్దాయిలో గోల్డ్, సిల్వర్, బ్రౌన్జ్‌మెడల్‌లు సాధించింది. తర్వాత ఇంటర్మీడియట్ బైపీసీ శ్రీ చైతన్య కాలేజ్ కూకట్‌పల్లి హైదరాబాదులో ఇంటర్ పూర్తి చేసింది. ఎలాగైనా డాక్టర్ కావాలనే పట్టుదలతో చదివి తన 2వ, ప్రయత్నంలోనే మహవీర్ మెడికల్ కాలేజ్ వికారాబాద్‌లో ఎంబీబీఎస్ ఫ్రీ సీటును సంపాదించింది.

## ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న కారు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*
రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. దమ్మపేట మండలం పాకలగూడెం





గ్రామానికి చెందిన కారం వివేక్, కూరం సంతోష్‌లు దమ్మపేట నుండి ద్విచక్రవాహనంపై అశ్వారావుపేట వైపు వస్తుండగా మండలంలోని నారంవారిగూడెం కాలనీ శివారులో వెనుక నుండి వస్తున్న కారు అదుపుతప్పి ఢీ కొట్టింది. దీంతో కారు పల్టీకొట్టి సమీపంలోని ఓ పామాయిల్ తోటలో పడగా ద్విచక్రవాహనంపై ఉన్న వారికి, కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే వారిని చిట్టితల్లి అంబులెన్స్ ద్వారా అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ రాజేష్ కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## 29రోజులుగా అన్నదాన కార్యక్రమం

*కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*
కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 29వ, రోజు కామేపల్లి అయ్యప్ప భక్తమండలి శుక్రవారం పడిపూజ నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కన్నమాల రాంబాబు స్వామి, తంగేళ్ళపల్లి తిరుపతయ్యస్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, భాగం రామారావు స్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి పూజలు నిర్వహించారు .దుంపటి ఉపేందర్ స్వామి, గుగ్గిళ్ళ రవి స్వామి, నిఖిల్ స్వామి, రాజేష్‌స్వామి, హీరాలాల్‌స్వామి, కాలు, తాతా నరేష్ స్వామి, గొట్టం మురళి స్వామి, భాస్కర్ స్వామి, తిరుపతయ్య స్వామి, పాల్గొన్నారు.




## ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకొండి

**-తహసిల్దార్ భగవాన్‌రెడ్డి**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు, రేపు అనగా డిశంబర్ 3,4 తేదీలలో బూర్గంపహాడ్ మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారని బూర్గంపహాడ్ తహసిల్దార్ భగవాన్‌రెడ్డి తెలియజేశారు. కావున 01.01.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటర్లు తమ తమ ఓట్లను పరిశీలించుకొనుటకు ఈ కార్యక్రమం వినియోగించుకోవాలని తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి భారతీయుడి బాధ్యత -టిఎన్‌జీవోస్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా స్థానిక టిఎన్‌జీవోస్ మరియు నీటిపారుదల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో టిఎన్‌జీవోస్ పిలుపుమేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయం నందు పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలోని భాగంగా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ వివిధ కార్యాలయాల్లో జరిగిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో మాట్లాడుతూ .. పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్క భారతీయుడి భాద్యత అని, దాన్ని ఉద్యోగస్తులైన మనంతరం తుచా తప్పకుండా పాటించాలని అన్నారు. నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కంభంపాటి ఆంజనేయులు,బెంజిమెన్ రామకృష్ణ, రాధిక, లక్ష్మీ, మహేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ మహాసభలను జయప్రదం చేయండి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ భద్రాచలం నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 41వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను పట్టణంలోని పలు కళాశాలలోని ఆవిష్కరించారు. ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర మహాసభలు డిశంబర్ 9,10,11, తేదీల్లో జగిత్యాలలో జరగనున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయిలక్ష్మన్ మాట్లాడుతూ .. రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి నాయకులు స్థితి నిరుద్యోగ స్థితి విద్యారంగ పరిరక్షణ తీర్మాణం ప్రవేశపెట్టనున్నారు. కావున మహాసభలను విద్యార్థులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నగర ఉపాధ్యక్షులు ఓగిరాల సాయిప్రసాద్, సీ.హెచ్.శ్రీనివాస్, పూర్వ ఏబీవీపీ నాయకులు ములిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ బాలాజీ, నగర కార్యవర్గ సభ్యులు సాయికిరణ్, తరుణ్, రాజేష్, వేణు,నిర్మల్, నితిన్, పాల్గొన్నారు.

# స్కీంలలో ఎమ్మెల్యేలకు అధికారాలు సరికాదు

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మిడియం బాబురావు, మచ్చా వెంకటేశ్వర్లు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం, దళిత బందు స్కీంలో ఎమ్మెల్యేలకే సర్వాధికారం అనే నిర్ణయాన్ని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు డా.మిడియం బాబురావు, నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వాలు పెట్టే సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందేవిధంగా ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే వరకే నిమిత్తం చేస్తే అదొక రాజకీయ పార్టీకే పరిమితం చేసినట్టుగా అవుతుందని వారన్నారు. ఈ స్కీంలలో రాజకీయ జోక్యం పెరుగుతుందని తద్వారా అర్హత కలిగిన పేదలకు నష్టం జరుగుతుందని, ప్రభుత్వ నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఎస్సీలు, ఎస్టీలు అధికంగా ఉన్నారని, అర్హత కలిగినటువంటి పేదలు వేలల్లో ఉన్నారని, అటువంటి వారికి



ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణం వ్యయం రూ.5లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పోడుభూముల విషయంలో గ్రామసభలలో ప్రభుత్వ అదికారులు సమన్వయంగా వ్యవరించాలని, తాతాల కాలం నుండి సాగులో ఉన్న గిరిజన, గిరజనేతర పేదలకు అర్హత కలిగి వాళ్ళకు అందరికి హక్కు పత్రాలు ఇచ్చే దిశగా ప్రభుత్వ అదికారుల ప్రయత్నం చేయాలని అన్నారు. పోడు భూముల సమస్యలను సరైన పద్దతిలో ప్రభుత్వం పరిష్కారం చేయని కారణంగా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. ఎప్పటి నుండో గూడు కట్టుకుని ఉన్న అసంతృప్తి కూడా ఇటువంటి ఘనటకు న్నదని అధికారులు సమన్వయంతో అమాయక గిరిజనుల విషయంలో పారదర్శకంగా ఆలోచించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఇప్పటికే పట్టాల పంపిణీ జరిగి ఉన్నట్లు అయితే ఇటువంటి అసంతృప్తులను తెరదింపేదిగా ఉండేదని అన్నారు. పోడుభూములను అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని, అవసరమైతే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులను కూడా పోడుభూముల అభివృద్ధి కోసం ఖర్చు చేయడం ద్వారా పేద గిరిజనులకు న్యాయం చేసినట్లుగా ఉంటుందని వారు కోరారు. కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సమావేశంలో పైనాయకులతో పాటు ఎం.బీ.నర్సా రెడ్డి, సరియం కోటేశ్వరరావు, సున్నం గంగ, మరం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, సరియం రాజమ్మ, కారం నరేష్, నకిరేకంటి నాగరాజు, మచ్చా రామారావు, బందెల చంటి పాల్గొన్నారు.

## దివ్యాంగులందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని వినతి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాద్రి ఫిజికల్ హ్యాండిక్యాప్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అన్నం సత్తిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస యాదవ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి గతంలో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకి కలెక్టర్ ఉత్తర్వులు ప్రకారం దివ్యాంగుల రిజర్వేషన్ ఐదు శాతంలో భాగంగా దివ్యాంగులకు కేటాయించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ .. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించడం జరుగుతుందని దీనికి సంబంధించి దివ్యాంగుల దరఖాస్తు పరిశీలిస్తున్నామని, పరిశీలించడం పూర్తవగానే త్వరలో పంపిణీ చేయనున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించడం జరగుతుందని తెలియజేశారు. ఇంకా అర్హత గల దివ్యాంగులు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వవచ్చని తెలిపారు. అధ్యక్షులు ఊటుకూరి సాయిరాం, రామ రుద్రయ్య, ఆనంద్, చైతన్య, రమేష్, రఘు, రమణ రాజు, కృష్ణకుమారి, శాంతకుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## యువజన హక్కుల సాధనకు పోరాడాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*




అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) భగవాన్ దాస్ కాలనీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ భద్రాచలం పట్టణ కార్యదర్శి కొలిపాక శివ మాట్లాడుతూ.. యువజన హక్కుల సాధన కొరకు కాలనీలో ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు యువత ఉద్యమించాలని ప్రభుత్వం ద్వారా అందే ప్రతి సంక్షేమ పథకం పేద ప్రజలకు అందేలా కాలనీలో యువకులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వాలు కూడా యువకులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా అభివృద్ధి జరిగేలా చూడాలని దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని ప్రజా పోరాటాల ద్వారా యువజన ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. అనంతరం భగవాన్‌దాస్ కాలనీ ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. కాలనీ ఏఐవైఎఫ్ కన్వీనర్‌గా గోపి, కో కన్వీనర్‌గా నెట్ట నిరంజన్‌లు మరో ఏడుగురుతో భగవాన్ దాస్ కాలనీ యువజన సమాఖ్య నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు మోరాల డానియల్ ప్రదీప్, ఏఐవైఎఫ్ పట్టణ కార్యనిర్వహక అధ్యక్షులు భరణిహరీష్, వేముల వెంకన్న, వేముల వాసు, నిట్ట అజయ్‌చంద్ర, చింటూ, పుట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం మైనార్టీ గ్రామకమిటీ ఎంపిక

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు ముస్లిం మైనారిటీ గ్రామ కమిటీ మరియు గ్రామ యువజన విభాగం కమిటీ వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలోకి తీసుకు వెళ్ళడంలో గ్రామ కమిటీ, గ్రామ యువజన విభాగం కీలక పాత్ర పోషించాలని మైనారిటీ మండల ఇన్చార్జ్ జక్కం సుబ్రహ్మణ్యం అన్నారు. మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ సాదిక్ పాషా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి గుల్ మొమమ్మద్ మాట్లాడుతూ.. భవిష్యత్ రాజకీయాల్లో యువకులు అన్నీ అంశాలపై అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి



తీసుకు వెళ్ళి ప్రచారం చేయాలన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు చేస్తున్న అభివృద్ధిని అందరికీ తెలిసేలా గ్రామంలో ఉన్న నాయకులు, యువత బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ నియోజకవర్గం అభివృద్ధి కేవలం రేగా కాంతారావుతోనే సాధ్యం అని అన్నారు. ఈ సందర్భంగా మండల మైనారిటీ ఇన్చార్జ్ జక్కం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. మన భవిష్యత్తు నాయకుడు రేగా కాంతారావు అని, వచ్చే ఎన్నికల్లో మనం అత్యధిక మెజారిటీతో గెలుస్తామని మన ఎమ్మెల్చే రేగా కాంతారావుని గెలిపించి మంత్రి స్థానంలో నిల పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నుకున్న నాగినేని ప్రొలు, రెడ్డిపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ సత్తార్, ఉపాధ్యక్షులుగా షేక్ అబ్బాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఇమామ్ సాబ్, కోశాధికారిగా షేక్ యాకూబ్ పాష, కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ కమిటీలో అధ్యక్షుడిగా షేక్ శారూఫ్, ఉపాధ్యక్షులుగా షేక్ ఆఫ్రోజ్, ప్రధాన కార్యదర్శిగా షేక్ వాజిద్, కోశాధికారిగా షేక్ ఫాయాజ్, కార్యవర్గ సభ్యులును ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గ్రామ అధ్యక్షుడు కాటం వెంకటరామిరెడ్డి, గ్రామ ప్రజలు, గ్రామ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## రేగా కృషితో రహదారులకు మహర్దశ



**పినపాక ప్రభాతవార్త:**

అభివృద్ధి పదంలో మండలాన్ని ముందుకు తీసుకుపోయే విషయంలో ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు కృషి చేస్తున్నారని తెరాస మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇబయ్యారం క్రాస్ రోడ్ గల తెరాస పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ గుమ్మడి గాంధీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కొత్తూరు నుండి జిన్నెలగూడెం వరకు రహదారి నిర్మాణన్ని 2 కోట్ల 50 లక్షల నిధులతో పనులు త్వరలోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. మల్లారం నుంచి చినరాజుపేట రహదారి మధ్యలో గల వాగు మీద బ్రిడ్జ్ నిర్మాణనికి రూ.60 లక్షల పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పినపాక నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రకటించిన రూ.100 కోట్ల ప్రత్యేక నిధులతో మండలానికి రూ.20 కోట్లు మంజూరు చేయడానికి ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు హామీ ఇచ్చారని తెలిపారు. మంజూరైన నిధులతో మండల పరిధిలోని పంచాయతీలలో త్వరలోనే చేపట్టే రహదారుల వివరాలు వారు తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో మంజూరైన నిధులను ప్రజలకు సంబంధించి ముఖ్య అవసరాలైన త్రాగునీరు, వైద్యానికి కేటాయించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నియోజకవర్గంలోని పినపాక మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు ఎంతో కృషి చేస్తున్నరు అని అన్నారు. ఈ సందర్భంగా ఏం సినిమాలు ప్రాంతాలకు ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావుకు మండల ప్రజల తరపున, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘ అధ్యక్షుడు రవిశేఖర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, అమరారం ఎంపీటీసీ కాయం శేఖర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాసుబాబు, శ్రీరామ్, వెంకటేశ్వరరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సత్తిబాబు, శాఖమూడి అఖిల్‌సాయి, గాండ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవైఫల్యం వలనే చంద్రుగొండ ఘటన



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్02:**

ప్రభుత్వ వైఫల్యం వల్లనే చంద్రుగొండ ఘటన జరిగిందని, పోడుభూముల సమస్యను పరిష్కరించకుండా అడవితల్లిని నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీ అడవిబిడ్డలను అడవి నుంచి తరిమివేయడం రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఏటీఏ) జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సింగా రవిబాబు అన్నారు. ఆయన శుక్రవారం సంతోష్‌నగర్‌లో జరిగిన జిల్లా స్థాయి విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ. ఎర్రబోడు గ్రామంలో జరిగిన సంఘటన చాలా బాధాకరమైనదని, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు కుటుంబానికి తమ సంఘం తరుపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. 5వ షడ్యూల్ అనేది ఆదివాసీలకు కేటాయించబడిన ప్రత్యేక భూభాగం, వాస్తవంగా ఈ ప్రాంతంలో ఆదివాసీలకు స్వయంపాలన ఉంటుందన్నారు. కడుపుమండిన ఆదివాసీ కన్నెర్రజేసి తిరగబడుతున్నాడన్నారు. 100 సంవత్సరాలుగా సాగుచేసుకొని జీవిస్తున్న ఆదివాసీల భూమిని అర్థాంతరంగా ఫారెస్ట్ అధికారులు దాడిచేసి అమానుషంగా లాక్కుంటున్నారన్నారు. అడ్డుకోబోయిన ఆదివాసీ బిడ్డలను బట్టలు తొలగిపోతున్నా వీడియోలు తీస్తున్నారన్నారు. బినామీ పేర్ల మీద ఎన్ని వందల ఎకరాలు నరికించారో మీకు తెలియదా? అన్నారు. పోలవరం, సీతారామ, కాలేశ్వరం వంటి ప్రాజెక్టుల పేరు చెప్పి ఎన్నివేల ఎకరాలు నరికారో, నీట ముంచారో అందరికీ తెలిసిందేనన్నారు. బెండాలంపాడు గుత్తికోయలను గ్రామ బహిష్కరణ చేయాల్సివస్తే 1970 తర్వాత వలస వచ్చిన గిరిజనేతరులను 5వ షెడ్యూల్ నుంచి బహిష్కరించాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో ఏటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీమల సత్యం, రాష్ట్ర కార్యదర్శి పోలెబోయిన బాబూరావు, ముక్తి సీతారాములు, కోరెం శ్రీను, పాయం రంగారావు, బక్కయ్య, పద్దం సూర్యనారాయణ, పూనెం రామకృష్ణ, తోలెం నాగేశ్వరరావు, పూనెం బాలరాజు, వజ్జా శ్రీకాంత్, కొమరం రామారావు, పాయం సూర్యం, ఇర్పా వెంకటేశ్వర్లు, కుంజా సుధాకర్ పాల్గొన్నారు.

## భట్టి నందిని కలిసిన కాంగ్రెస్ మహిళలు



**బోనకల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

గోవిందాపురం ఏ సర్పచర్ భాగం శ్రీనివాసరావు సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క నివాసంలో సుక్రువరం గోవిందాపురం ఏ గ్రామ యూత్ కాంగ్రెస్, గ్రామ కాంగ్రెస్ మహిళలు కలిసి పలు సమస్యలు గురించి కలిసారు. గత 8సంవత్సరాల నుండి ఇల్లు లేక చాలా ఇబ్బందులకు గురౌతున్నామని మహిళలు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కకి విన్నవించారు. మల్లు నందిని విక్రమార్క స్పందించి తమ సమస్యలు మన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళి తమ తమ సమస్యలను పరిష్కారం అయ్యే దిశగా సహకరిస్తానని సహాకారం అందిస్తారని గ్రామ యూత్ కాంగ్రెస్, మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందాపురం ఏ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, బోనకల్ బీసీ సెల్ అధ్యక్షుడు కందులు పాపారావు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చింత గణేస్, ఇస్రం గోపి, బుశిపోగు సైదులు పాల్గొన్నారు.

## బీజేపీలో పలు కుటుంబాలు చేరిక



**బోనకల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

స్దానిక మండలంలోని ఆళ్ళపాడు గ్రామంలో గ్రామ అద్యక్షులు డీవీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ యువనేత బీపీ నాయక్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్‌లు పాల్గొన్నారు. రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్‌గా ఎన్నికైన తర్వాత మొట్టమొదటి సారిగా ఆళ్ళపాడు గ్రామానికి విచ్చేసిన బీపీ నాయక్‌ను పలు కుటుంబాలకు పార్టీ కండువా వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. తదనంతరం గ్రామ కమిటీ పొందుపరిచిన పలు అంశాలను చర్చిస్తూ, రాబోయే ఎన్నికలలో భారత జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి బూత్ కమిటీలు చాలా ముఖ్యమని వాటిని మరీంత బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర కమిటీ ప్రణాళికలను కార్యకర్తలకు, నాయకులకు వివరించి వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరీదు పరశురాముడు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మంద రాజ్యం, కిసాన్ మోర్చా మండల నాయకులు సురేష్, మైనార్టీ మోర్చా నాయకులు హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార జాతను జయప్రదం చేయండి

**బోనకల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇస్తూ, రాష్ట్రాల హక్కులను హరిస్తూ, అశాస్త్రీయ, తిరోగమణ భావాలను బోధించే విధంగా రూపొందించిన నూతన విద్యా విధానం 2020ని రద్దు చేయాలని, 2004లో నాటి బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని ఉపసంహరించి అందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) పిలుపుమేరకు ఈ నెల 5,6వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా జరగనున్న ప్రచార జాతాలను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం బోనకల్లులో జరిగిన యుటీఎప్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... సీపీఎస్‌ని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయకుంటే దేశవాప్తంగా ఉద్యమం నిర్వహిస్తామన్నారు. ఈ రెండు సమస్యల మీద దేశవ్యాప్తంగా ప్రచార జాతాలు, సంతకాల సేకరణ జరుగుతున్నాయన్నారు. సీపీఎస్‌ని అమలు చేయడం లేదా రద్దు చేసుకోవడం రాష్ట్రాల పరిధిలోని అంశమని పార్లమెంట్‌లో చెప్పి మరోవైపు ఆ విధంగా రద్దు చేసుకున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాలకు వారు చెలినంచిన సొమ్ములు వెనక్కి ఇవ్వడం కుదరదని చెప్పటం దుర్మార్గమన్నారు. పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని సవరించి సీపీఎస్ విధానానినన రద్దు చేయాలని, దాని నుండి బయటకు వచ్చే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి ప్రీతం, గుగులోతు రామకృష్ణ, సదాబాబు, ఎంసీఆర్ చంద్రప్రసాద్, పి గోపాలరావు, పి నర్సింహారావు, రంగారావు, రమేష్, పి రాణి తదితరులు పాల్గొన్నారు.






## కిడ్నీ బాధితురాలికి రూ. లక్ష ఆర్థిక సహాయం



**చింతకాని, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కుండెన శైలజకి 2మూత్రపిండాలు దెబ్బతినడంతో డయాలసిప్ చేయంచుకుంటున్నారు. ఆపరేషన్ నిమిత్తం మాజీ స్వయంగా బాధితురాలికి రూ. లక్ష ఆర్ధిక సహాయం అందజేసి వారి ఔదార్యం చాటుకున్నారు. ఆపరేషన్ విజయవంతం అయ్యి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. రామకృష్ణాపురం గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చిన ఆదుకోవడానికి ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, సీపీఎం గ్రామ శాఖ అధ్యక్షులు వాకా సీతారామిరెడ్డి, నాయకులు శెట్టి మోహన్‌రావు, కన్నెబోయిన సీతారామయ్య, శెట్టి సురేష్, దేవరపల్లి మోహన్‌రెడ్డి, కొలిపాక వీరబాబు, శెట్టి జనార్దన్, గుంటి గురువులు, బాధితురాలి కుటుంబ సభ్యులు కుండెన వెంకయ్య, హన్మంతరావు, సాయి పాల్గొన్నారు.

## పీడీఎస్‌యు ర్రాష 22 మహాసభలు జయప్రదం చేయండి



**చింతకాని, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

డిసెంబర్ 7,8వ తేదీలలో హైదరాబాదులో జరిగే పీడీఎస్‌యు రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యు ఖ డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్ విద్యార్థులను కోరారు. రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ప్రభుత్వ విద్యను మింగేందుకు ప్రభుత్వం కార్పొరేట్ విద్యాధిపతులతో కుమ్మకై ఎటువంటి షరతులు లేకుండా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు విపరీతమైన పర్మిషన్‌లు ఇస్తూ ప్రభుత్వ విద్యా పతనానికి ప్రభుత్వమే ఒడిగడుతుందని వారన్నారు. బీజేపీ ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని ఫాసిజం వైపు అడుగులు వేసూనత మతోన్మాద పాఠ్యాంశాలను బోధించేందకు సిద్దపడుతున్న క్రమంలో విద్యార్థులు మేల్కొని ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. మహాసభలు జరుపుకుంటున్న నేపథ్యంలో విద్యారంగ సమస్యలను, బీజేపీ పాసిస్టు విధానాలపై చర్చించి భవిష్యతునత ఉద్యమ కార్యచరణకు పీడీఎస్‌యు సిద్దమౌతుందని విద్యార్థి పోరాటాలలో విద్యార్థులు మరీంత భాగస్వామ్యంతో ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పడీఎస్‌యు హరినాథ్, చరణ్, జీవన్, వినయ్, రాకేస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## కార్మిక చట్టాలను సవరిస్తే ప్రతిఘటన తప్పదు

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:




కార్మిక చట్టాలను సవరిస్తే ప్రతిఘటన తప్పదని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, కార్పోరేట్ శక్తుల నుంచి ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని, ఈ చట్టాలను నాలుగు కోడ్‌లుగా యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే చర్యలకు పాల్పడుతోందన్నారు. దేశ ప్రజలకు, రైతాంగానికి గుదిబండలా విద్యుత్ సవరణ బిల్లు తీసుకొచ్చిందని, దీన్ని ఉపసంహరించుకునే వరకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని, కార్మికులకు, ఉద్యోగులకు నష్టదాయకంగా ఉన్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, బండి నాగేశ్వరరావు, గెద్దాడు నగేష్, మాతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, రమణయ్య, సీఐటీయూ నుంచి బ్రహ్మాచారీ, వీరన్న, రాజారావు, జలీల్‌పాషా పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన టీవీవీపీ కమిషనర్

కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:



కలెక్టర్ అనుదీప్ ప్రత్యేక చొరవతో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ఆమరుమూల ప్రాంతమైన చర్ల, అశ్వారావుపేట, ఇల్లెందు, బూర్గంపాడు, మణుగూరు ఆస్పత్రుల్లో మొత్తం 37 మంది డాక్టర్లను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. డీసీహెచ్ఎస్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయా నియోజకవర్గ శాసనసభ్యులను సమన్వయం చేసుకుంటూ కలెక్టర్ సూచనలతో అన్ని ఆస్పత్రుల్లో ఆపరేషన్ థియేటర్లు ప్రారంభించడంతో పాటు 9 మంది ప్రసూతి వైద్యులను నియమించారు. ఆయా వైద్యశాలల పురోగతి పట్ల కమిషనర్ అజయ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన జూమ్ సమావేశంలో కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. కాగా ఈ ప్రక్రియ కేవలం మూడు నెలల్లోపు పూర్తి చేయడం విశేషమని అన్నారు.

## ఉరేసుకొని మైనర్ బాలుడు ఆత్మహత్య

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:



ఉరేసుకొని మైనర్ బాలుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని డ్రైవర్స్ కాలనీలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... డ్రైవర్స్ కాలనీకి చెందిన శ్యాం (16) అనే మైనర్ బాలుడు ఫోనర్‌లో గేమింగ్‌కు ఆలవాటు పడ్డాడు. దీంతోపాటు అతని మానసిక పరిస్థితి సరిగా లేకపోవడం వల్లనే తాను ఆత్మహత్య చేసుకుంటున్నాని, తన చావుకు ఎవరు కారణం కాదంటూ సూసైడ్ నోట్ రాసి మరి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# రోజుకు 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలి

### - సింగరేణి సీఎండీ శ్రీధర్

కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి మిగిలి ఉన్న 4 నెలల కాలంలో రోజుకు కనీసం 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలని సింగరేణి సీఎండీ శ్రీధర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన డైరెక్టర్లు, ఏరియాల జీఎంలతో ఉత్పత్తి లక్ష్యాల సాధనపై ప్రత్యేక సమీక్షను నిర్వహించారు.




చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో భారీ వర్షాలు కురిసి కొంత ఉత్పత్తికి ఆటంకం కలిగినప్పటికీ తిరిగి ఏరియాల వారీగా పుంజుకొని లక్ష్యాల సాధన దిశగా ముందుకు వెళ్లడం హర్షనీయమని అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు చంద్రశేఖర్, బలరాం, సత్యనారాయణరావు, అడ్వైజర్ డీఎన్ ప్రసాద్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ జే.ఆల్విన్, జీఎం కో ఆర్డినేషన్ ఎం. సురేష్, జీఎం మార్కెటింగ్ సూర్యనారాయణ, జీఎం నర్సింహారావులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -ఎమ్మెల్యే మెచ్చాకు వినతి

ములకలపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ములకలపల్లి రైతువేదిక వద్ద అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల కార్యదర్శి బుగ్గా వెంకటనర్సమ్మ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కోడిగుడ్ల బిల్లులను వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మేలు చార్జీలు



పెంచాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో సంగం అంజమ్మ, పదం తిరుపతమ్మ, సున్నం పుష్ప, ముదిగొండ అనసూర్య, క్రాంతి, జారె లక్ష్మి తదితరులు ఉన్నారు.

## రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్ సమావేశం

కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:



రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్ సమావేశం రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్ కమిటీ సభ్యుల సమావేశం జాయింట్ సెక్రటరీ లిక్కి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, క్లబ్ సెక్రటరీ శ్రావణ్‌కుమార్‌లు మాట్లాడారు. ఏరియాలోని కమిటీ సభ్యులైన ఉద్యోగులకు గిఫ్టులను త్వరలో పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి గిఫ్టులను తీసుకన్నామని, ఈ గిఫ్టులను ఫ్యామిలీ డే రోజున కొత్తగూడెం ఏరియా జీఎం చేతుల మీదుగా పంపిణీ చేయాలని నిర్ణయించారు. చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, కుమార్, శేషం రాజు, జే.రాజు, మందా సంజీవరావు, శ్రీనివాసరెడ్డి, మహేష్‌లు పాల్గొన్నారు.

## ఎన్‌సీఎస్‌టీసీలో విద్యార్థుల ప్రతిభ

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:




పాల్వంచ వేదికగా రెజీనా పాఠశాల ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎన్‌సీఎస్‌టీసీ 2022లో పోస్టరింగ్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ న్యూట్రీ బూస్టర్స్ అనే అంశంపై జరిగిన పోటీల్లో విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలిచారు. తనిష్క, గ్రీష్మ, కృష్ణ కృతిక, హర్షిక, ఎం.శౌర్య, గైడ్ టీచర్ జ్యోతిలను డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేష్‌లు అభినందించారు.

## మారుమూల ప్రాంతాల్లో పోలీసుల తనిఖీ

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:

మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ఏజెన్సీ ఏరియాలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీ చేపట్టారు. బంగారు చెలక, పాతచింతకుంట, కొత్త చింతకుంట, బొజ్జలగూడెం, లక్ష్మీపురం, మైలారం గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టు వాల్ పోస్టర్ల ప్రచురణ కొత్తవారు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

# ఎర్రబోడును సందర్శించిన కోదండరాం

### - ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి చేయడంతోనే ఎఫ్ఆర్‌వో హత్య

చంద్రుగొండ, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:

రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన అటవీశాఖ అధికారి ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు పోడు పోరు ఘర్షణలో చత్తీస్‌గఢ్ రాష్ట్ర వలస గొత్తికోయల దాడిలో గత వారం రోజుల క్రితం ఎఫ్ఆర్‌వో హత్యకు గురైన ఘటనపై శుక్రవారం మండలంలోని బెండాలపాడు పంచాయతీ శివారు ఎర్రబోడు గ్రామాన్ని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సందర్శించారు. ఎఫ్ఆర్‌వో హత్యకు గల కారణాలను ఎర్రబోడు గ్రామ కుల పెద్ద రవ్వ రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అలానే వారు ఎప్పటినుంచి ఎర్రబోడు గ్రామంలో నివసిస్తున్నారు. వారికి ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన ఆధార్, జాబ్ కార్డు, ఓటరు



గుర్తింపు కార్డులను పరిశీలించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడారు. అటవీ హక్కుల చట్ట ప్రకారం అడవిలో నివసించే హక్కు వీరు ఉందని, వీరిని గ్రామ బహిష్కరణ చేయాలంటూ గ్రామసభ ఏర్పాటు చేసి బహిష్కరించాలని తీర్మానం చేయడం హేయమైన చర్య అన్నారు. ఇక్కడే ఉంటారు వారికి ప్రజభుత్వ నుంచి అందాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు విద్య వైద్యం పాటు వివిధ అన్ని మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే సమకూర్చాలని డిమాండ్ చేశారు. వారికి జరిగిన అన్యాయాన్ని ఎస్సీ,ఎస్టీ కమీషనర్, మానవ హక్కులకు ఫిర్యాదు చేసి వారికి న్యాయం చేస్తామని అన్నారు.

**- ఎఫ్ఆర్‌వో హత్యను ఖండించిన కోదండరాం**

ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం తీవ్రంగా ఖండిస్తూ శ్రీనివాసరావు హత్యకు దారి తీసిన పోడు ఘర్షణలో ఎఫ్ఆర్‌వోను హత్య ఘటనను తీవ్రంగా ఖండించారు. దాడులు ప్రతీ దాడులు సరికాదని, పోడు సాగుదారులు కూడా అధికారులతో సమన్వయంతో నిబంధనల ప్రకారమే పోడు కోసం పోరాటాలు ఏయాలని తప్ప దాడులు సరికావన్నారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాలని వారిని హెచ్చరిస్తూనే ఈ ఘటన అంతటికి ప్రభుత్వమే కారణమంటూ ఎప్పటి నుండో పోడు భూములకు పట్టాలు ఇస్తానని అన్న ప్రభుత్వం కాలయాపన చేయబట్టి ఈ ఘటన జరిగిందన్నారు.

# దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే దళితబంధు



*కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:* దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే దళితబంధు పథకాన్ని సీఎం కేసీఆర్ తీసుకొచ్చారని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో దళితబంధు పథకం కింద మంజూరైన వనమా ట్రేడర్స్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, రుక్మాంగదర్ బండారి, బండి నరసింహా, అంబుల వేణు, వేముల ప్రసాద్, విజయ్, సత్యనారాయణ చారీ, కో ఆప్షన్ సభ్యులు కనుకంట్ల పార్వతి, దిశ కమిటీ మెంబర్లు పరంజ్యోతిరావు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు డీఏవీ విద్యార్థి

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



స్థానిక డీఏవీ పాఠశాలకు చెందని ఎం. సేవిత జిల్లాస్థాయి కళా ఉత్సవ్ 2020-23 పోటీలను కొత్తగూడెం విద్యాశాఖ సింగరేణి పాఠశాలలో జానపద నృత్యం పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదే విధంగా శాస్త్రీయ నృత్యం కూచిపూడి సోలో విభాగంలో ఎం. ఆశ్రిత ద్వితీయ స్థానం పొందడం జరిగింది. వీరిని ప్రిన్సిపాల్ రామారావు, డాన్స్ టీచర్ వెంకటేశ్వర్లు ప్రశంసించారు.

## వాహనాలు తనిఖీ చేసిన ట్రాఫిక్ పోలీసులు

*కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:*



కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీని శుక్రవారం నిర్వహించారు. వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు లేకుండా, హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిని ఆపి పరిశీలించారు. దాదాపు 40 వాహనాలను ఆపి ఫైన్ వేసి కొత్త నంబర్ ప్లేట్లు వేయించి ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహనర కల్పించి మళ్లీ నంబర్ ప్లేట్ లేకుండా నడిపితే వెహికిల్ సీజ్ చేస్తామని అన్నారు. ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో రాజేందర్, ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది నర్సింహారావు, నాగరాజు, రాఘవ, నగేష్‌లు పాల్గొన్నారు.

## మండలంలో జెడ్పీ సీఈవో పర్యటన

*చుంచుపల్లి, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



మండలంలో ఫ్రైడే - డ్రైడే సందర్భంగా చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారిణి మెరుగు విద్యాలత పర్యటించారు. మండలంలోని నందాతండా, త్రీ ఇంక్లైన్, రాంపురం, వెంకటేశ్వర కాలనీ, బాబూక్యాంప్ పంచాయతీల్లో పర్యటించారు. ఈ పంచాయతీల్లో జరుగుతున్న తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఈ ఏడాది ఏర్పాటు చేయబోయే నర్సరీల పనులను పరిశీలించారు., ఆమె వెంట ఎంపీడీవో రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సర్పంచ్‌లు రతన్, బాబురావు, మోతి, కార్యదర్శులు వసంత,పాషా, వెంకటేశ్వర్లు, అరుణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన వారు కొత్త ఓటరుగా ధరఖాస్తు చేసుకోవాలి

*సుజాతనగర్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటరుగా ధరఖాస్తు చేసుకోవాలని సుజాతనగర్ తహసీల్దార్ సునీల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వేపలగడ్డలో ఉన్న అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహనర కల్పించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2023 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించే ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ సీతారాంప్రసాద్, డైరెక్టర్ నరసింహారావు, ఆర్ఐ కాంతారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లంకి నారాయణ మృతి బాధాకరం



*జూలూరుపాడు, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:* జూలూరుపాడు మండలానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు ఎల్లంకి నారాయణ (90) మృతి చెందడం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సీపీఐ జాతీయ నాయకుడు పువ్వాడ నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఆయన మృతదేహానికి పూలమాల వేసి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. రాజకీయ జీవితం మొత్తం సీపీఐ పార్టీతోనే ముడిపడి ఉండటం గర్వకారణమని, నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం శ్రమించడాని పార్టీ సిద్ధాంతాలను నమ్మి ప్రజల కోసం పనిచేసిన మంచి నాయకుడిని కోల్పోయామని, వారి కుటుంబానికి సీపీఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఎర్ర బాబు, చంద్ర నరేంద్రకుమార్, బానోత్ విజయబాయి, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, చింతా స్వరాజ్‌రావు, ఎస్కే నాగుల్‌మీరా, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, యాసా రోశయ్య, గార్లపాటి వీరభద్రంలు నివాళులర్పించారు.

## దివ్యాంగుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

*కొత్తగూడెం, ప్రభాతవార్త:*



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొత్తగూడెంలోని దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన స్థలంలో జరిగే కార్యక్రమానికి దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ అన్నారు. కలెక్టర్ అనుదీప్ ముఖ్య అతిథిఅ పాల్గొని ఆటల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు అందిస్తారని అన్నారు.

## కేంద్రం దిష్టిబొమ్మ దగ్ధం

*సుజాతనగర్, ప్రభాతవార్త:* కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్మిక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు రెబల్‌లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ప్రభుత్వ ఆస్తులను అమ్మకాన్ని ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్రం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు పీర్ల రమేష్ మాట్లాడుతూ... నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యులపై పెనుభారం మోపడాన్ని అన్నారు. చింతల శ్రీనివాసరావు, చల్లా అశోక్, గండమాల భాస్కంరావు, శంకర్, ఈర్ల వసంత, బొల్లం శ్రీను, హన్మయ్య, రాజు, సట్టు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ నిరంకుశ నియంత వైఖరిని ప్రతిఘటించాలి




*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:* అదాని, అంబానీలకు దోచిపెట్టడం కోసం, ప్రభుత్వ ఆస్తులను, ప్రైవేటీకరించడం మోడీ నిరంకుశ నియంత వైఖరిని ప్రతిఘటించాలని ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్, ఇఫ్టూ సంఘాల ఆధ్వర్యంలో మోడీ అదాని, అంబానీ జేబులు నింపడం కోసం, ప్రభుత్వ రంగ పరిశ్రమలను, ప్రైవేటీకరిస్తున్నాడని, వెంటనే నిలుపుదల చేయాలని అన్నారు. భారత లేబర్ కాన్ఫరెన్స్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రక్షణశాఖ పరిశ్రమలకు అత్యవసరంగా చట్టం, నుంచి, ఉపసంహరించాలని ఈపీఎస్ కనీస పెన్షన్ రూ.7500 పెంచాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించారు.

## మూడవ రోజు కోలిండియా ఇంటర్ కంపెనీ ఫుట్‌బాల్ పోటీలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:* సింగరేణి కార్పోరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మూడవ రోజు కోలిండియా స్థాయి ఇంటర్ కంపెనీ ఫుట్‌బాలక్ష పోటీలు ఉత్కంఠంగా కొనసాగుతున్నాయి. ముఖ్య అతిథిగా జీఎం సివిల్ సీహెచ్ రమేష్‌బాబు హాజరయ్యారు. రెండవ లీగ్ మ్యాచ్ సింగరేణి, బీసీసీఎల్ జట్ల మధ్య జరుగుతున్న సందర్భంగా ఆయన క్రీడామైదానానికి వచ్చి సింగరేణి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, సీనియర్‌పీవోలు గట్టు స్వామి, సుశీల్‌కుమార్, టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, జేబీ మోహన్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# పినపాకను అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ప్రతిఏజెన్సీ గ్రామానికి బీటీరోడ్ల నిర్మాణం
- అన్ని అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తిచేస్తా
- పినపాకకు మరో రూ.42.21 కోట్ల నిధులు
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు
- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్02:*

పినపాక నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, రాష్ట్రప్రభుత్వం ద్వారా పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి రాష్ట్రంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉంచుతానని, పినపాక ఏజెన్సీ అభివృద్ధికి మరో రూ.42.21 కోట్ల నిధులు మంజూరువచ్చాయని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతీ ఏజెన్సీ గ్రామానికి బీటీరోడ్ల నిర్మాణాలు చేపడతామ న్నారు. రానున్నరోజుల్లో మరింత అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని నిలబెడతానని, అన్నిగ్రామాల్లో డ్రైన్లు, సీసీరోడ్లు, కల్వర్టుల నిర్మాణపనులను పూర్తిచేస్తానన్నారు. అన్నిరకాల పనులు పూర్తిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన నిధులు అందజేస్తుందన్నారు. కోట్లాదిరూపాయల నిధులు ప్రభుత్వం నుంచి మంజూరవుతున్నాయన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పూర్తి సహాయసహకారాలు అందజే స్తున్నారని, వారి నాయకత్వంలో నిధుల కొరత లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతు న్నామన్నారు. ప్రజాసంక్షేమమే టీఆర్‌ఎస్‌పార్టీ ధ్యేయమని, అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. నిత్యం ప్రజలమధ్య ఉంటూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అదేవిధంగా ప్రభుత్వపథకాలను గ్రామాల్లోని ప్రజలకు వివరించాలన్నారు. అన్ని మండలాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా పనిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే ప్రతిపక్షపార్టీలు ప్రజల వద్దకు వస్తూ ఉంటాయని, టీఆర్‌ఎస్‌పార్టీ మాత్రం ఎల్లవేళలా ప్రజలతో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాల్పంచుకుంటుందన్నారు. అన్నిగ్రామాల్లో పార్టీ నిర్మాణం ధృఢంగా ఉండేలా పార్టీలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌పార్టీ 100సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా అనేకరకాల అభివృద్ధిపనులు చేస్తున్నామన్నారు. అన్నిరకాల అభివృద్ధి పనులను, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిసోషల్‌మీడియా వారియర్ ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రాం, ట్విట్టర్, వాట్సప్‌ల ద్వారా ప్రజలకు చేరవేయాలని, ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన తెలిపారు.



# అధికారుల అత్యుత్సాహం

- మణుగూరు మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల ఆగ్రహం
- మండల అభివృద్ధికి రూ.32కోట్ల కేటాయింపు పట్ల ప్రభుత్వవిప్ రేగాకు కృతజ్ఞతలు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్02:*

అధికారులు అత్యుత్సహం ప్రదర్శిస్తున్నారని, మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ప్రగతి నివేధికలు ఇవ్వకపోగా కొంతమంది అధికారులు హాజరుకావట్లేదని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ, ఎక్సైజ్‌శాఖల అధికారులు కనీసం వివరాలు లేకుండా కిందిస్థాయి సిబ్బందిని సమావేశానికి పంపుతున్నారని ప్రజాప్రతినిధులకు కనీసం సమాధానం కూడా ఇవ్వలేని వారిని పంపుతున్నారని మండిపడ్డారు. పోడుభూముల సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అటవీశాఖ కూనవరం సెక్షన్‌ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని తీర్మాణం చేశారు. మండల అభివృద్ధికి రూ.32కోట్ల నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రేగా కాంతారావుకు మరో తీర్మణంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మణుగూరు మండల పరిషత్ సమావేశాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. వాడీవేడిగా జరిగిన సమావేశంలో పలు తీర్మాణాలు చేశారు. ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు తమ ప్రగతి నివేధికలను చదివి వినిపించారు. కొందరు ప్రగతినివేదికలు ఇవ్వకపోగా కిందిస్థాయి సిబ్బందిని సమావేశానికి పంపడంతో ఆశాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారిలు మాట్లాడుతూ.. ప్రత్యేకశ్రద్ధతో మండల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నారన్నారు. డ్రైన్లు, రహదారులు, మంచినీరు, పాఠశాలల అభివృద్ధి, క్రీడాప్రాంగణాలు, ఆస్పత్రుల కోసం ప్రత్యేకంగా రూ.32కోట్ల నిధులను ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడంపట్ల సర్వసభ్య సమావేశంలో ఆయనకు అభినందనలు తెలుపుతూ తీర్మాణం చేశారు. మండలంలో ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పోడు సర్వేకోసం ధరఖాస్తు చేసుకున్నా పట్టించుకోవడం లేదని, ప్రభుత్వ ఆదేశాలను సైతం లెక్కచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూనవరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తీర్మాణం చేసినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వీరబాబు, వైస్ ఎంపీపీ కేవీ.రావు, ప్రజాప్రతినిధులు, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పేదోడికి అండగా కేసీఆర్

- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మెచ్చా

*ములకలపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ప్రతి పేదోడికి సీఎం కేసీఆర్ అండగా నిలుస్తారని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయం వద్ద 25 మంది కల్యాణలక్ష్మి లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాధీముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై లబ్దిదారులకు రూ.26లక్షల విలువైన చెక్కులను వారికి అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో ఆడబిడ్డలు ఉన్న తల్లిదండ్రులు పెళ్లి చేయాలంటే పడుతున్న బాధలను చూసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాధీముబారక్ వంటి బృహత్తర పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తూ ఆ కుటుంబాల్లో వెలుగులు నింపి ఆర్థిక భరోసా కల్పించారన్నారు. రైతులు కళ్లల్లో నేడు ఆనందం చూస్తున్నారనంటే దానికి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి అమలుచేసిన పథకాలే కారణమన్నారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి మరోమారు రావడానికి ప్రజలు కేసీఆర్‌ను ఆశీర్వదించాలని గుర్తుచేశారు. అనంతరం ఆయన నల్లమూడిలో రూ.1.60కోట్లతో మంజూరైన బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. టేకులగుంపు గ్రామంలో గుండెపోటుతో మృతిచెందిన పాండ్ర నరేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. గండిప్రోలులో కుర్సం వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. తహశీల్దార్ వీరభద్రం, ఎంపీడీవో నాగేశ్వరరావు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, కార్యదర్శి అంజి పాల్గొన్నారు.

# న్యూట్రీ గార్డెన్లు ఏర్పాటుకు నీటి సౌకర్యం కోసం జాబితా అందించాలి

*కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



న్యూట్రీ గార్డెన్లు ఏర్పాటుకు నీటి సౌకర్యం లేని అంగన్‌వాడీ కేంద్రాల జాబితా అందజేయాలని కలెక్టర్ అనుదీప్ సంక్షేమశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చిన్నారులను రక్తహీనత నుంచి కాపాడేందుకు మొదటి దశలో చేపట్టిన చిరుధాన్యాలతో కూడిన ఆహారం ఇవ్వడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని, అదే స్ఫూర్తితో 2వ దశలో 1079 అంగన్‌వాడీ కేంద్రాల్లో చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో అశ్వారావుపేట, బూర్గంపాడు, దుమ్ముగూడెం, పాల్వంచ, టేకులపల్లి, దమ్మపేట ప్రాజెక్టుల్లో 1079 అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ కేంద్రాల్లో 582 మంది గర్భిణీలు 4 వేల మంది బాలింతలు, 14667 మంది 3 నుంచి 6 సంవత్సరాలు చిన్నారులకు ప్రతీ బుధవారం, శనివారం చిరుధాన్యాలతో కూడిన ఆహారం అందించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూవో వరలక్ష్మి, సీడీపీవోలు , సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# మైనార్టీ విద్యార్థులకు ఫ్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు యధావిధిగా కొనసాగించాలి

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం సారపాకలోని పెద్ద మస్జీద్ (మస్జిద్ ఏ దావత్)లో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మహమూద్‌ఖాన్ మాట్లాడుతూ .. విద్యార్థులకు ఫ్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు మీద కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులకు దాదాపు 40 నుండి 50 వేల మంది విద్యార్థులు నష్టపోతున్నారని, ఈ నిర్ణయంతో పేద మధ్య తరగతి విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రెస్ ప్రెసిడెంట్ ఎం.డీ ఖరీంపాషా, ఆర్గనైజింగ్ సెక్రటరి యాకూబ్ పాషా, సారపాక టౌన్ కార్యదర్శి ఆరిఫ్, జహీర్, రెహమాన్, షరీఫ్, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీస్కూల్ భవిత సెంటర్ నందు దివ్యాంగ చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి 3వ తేదీ దివ్యాంగుల దినోత్సవం రోజు బహుమతులను అందజేసి వారికి దివ్యాంగ దినోత్సవం జరుపనున్నట్లు భవిత సెంటర్ ఎస్.పద్మావతి తెలిపారు.

# త్రివేణిలో జాతీయ కాలుష్య నియంత్రణా దినోత్సవ వేడుకలు

<u>*ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 2, ప్రభాతవార్త :*</u>
జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవంను శుక్రవారం త్రివేణి పాఠశాలలో ఘనంగా పాఠశాల డైరెక్టర్ డా|| గొల్లపూడి వీరేంద్రచౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వీరేంద్రచౌదరి మాట్లాడుతూ.... 1984న జరిగిన బోపాల్ గ్యాస్ లీకేజ్ దుర్ఘటన ఈ రోజునే జరుపుకుంటున్నారని తెలిపారు. అనంతరం అందరూ కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... పలు రకాల కాలుష్యాలు వాటి వల్ల వచ్చే ఇబ్బందులు, నివారణా చర్యలు గురించి విద్యార్ధులకు వివరించారు. అనంతరం విద్యార్దులకు డ్రాయింగ్, ఎలక్యూషన్ పోటీలను



నిర్వహించారు. ఇందులో గెలిచిన విద్యార్ధులను బహుమతులతో అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేని, కృష్ణవేణిల అదిపతి వై వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అకాడమిక్ ఇన్‌చార్జీ ముస్తఫా, కిడ్స్ ఇన్‌చార్జీ శ్రీదేవి, క్యాంపస్ ఇన్‌చార్జీ చార్లెస్, ఐఐటీ అకాడమిక్ ఇన్‌చార్జీ అశోక్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జీ సందీప్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సీడీఐ క్రాష్ కోర్స్‌కు 7గురు ఎస్‌బిఐటీ విద్యార్ధులు ఎంపిక

<u>*ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 2, ప్రభాతవార్త :*</u>
సీడీఐ (కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ ఇన్సిట్యూట్) క్రాష్ కోర్స్‌కు 7గురు ఖమ్మం ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విద్యార్ధులు శుక్రవారం ఎంపికైయ్యారు. ఈ కోర్స్‌లో ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత మార్కెట్‌లో ఏలా ఉండాలి...? నిర్మాణాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తధితర అంశాలపై వివరిస్తారు. వాస్తవంగా ఈ విక్షణకు కంపెనీ వారు ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున వసూలు చేస్తారు. అయితే కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని కంపెనీ శిక్షణను ఉచితంగా అందించేలా ప్రతినిధులతో చర్చించి వారిని ఒప్పించారు. కాగా ఈనెల 4నుండి



ఫిబ్రవరి 5వరకు హైదరాబాదులో ఆదివారం రోజుల్లో జరగనున్న ఈ శిక్షణకు ఎంపికైన విద్యార్ధులను శుక్రవారం అబినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ శిక్షణను ఉపయోగించుకొని విద్యార్ధులు వృద్దిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి దాత్రి, ప్రిన్సిపాల్ డా|| పి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్లు డా|| ఎవీవీ శివప్రసాద్, డా|| సుభాష్‌చందర్, జి ప్రవీణ్‌కుమార్, సీడీఐ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు, సీవిల్ విభాగ అధిపతి బి సురేష్, అసిస్టెంట్ ప్రొపెసర్ ఎల్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని ర్యాలీ

<u>*ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 2, ప్రభాతవార్త :*</u>
జార్జిరెడ్డి జంపాల స్పూర్తితో విద్యార్ధులు ఈ నెల 7చ8వ తేదీలలో హైదరాబాదులో జరిగే పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యు రాష్ట్ర నాయకులు దీపిక, ఖమ్మం నగర కార్యదర్శి కరుణ్‌లు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు నగర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో మహిళా డిగ్రీ కళాశాల నుండి ఎస్సీ హాస్టల్ మీదుగా ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ విద్యను రక్షించవల్సిన పాలకులే విద్యను నిర్లక్ష్యం చేయడం వలన బీద, మధ్య తరగతి విద్యార్ధులకు విద్య దూరం అవుతున్న పరిస్దితి ఉన్నది. అందరికి ఉచితమైన, నాణ్యమైన



విద్యను పాలకవర్గాలు అందించాలని, విద్య పట్ల పాలకులు తీరు సరైన పద్దతిలో లేదని ఆయన అన్నారు. హైదరాబాదులో జరిగే పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభలను విద్యార్ధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, ఖమ్మం నుండి వందలాది మంది విద్యార్ధులు 7న హైదరాబాద్ కదలాలని వారు పిలుపునిచ్చారు. పీడీఎస్‌యు నాయకులు సింరధు, గణేష్, రాకేష్, మహేశ్వరి, నవీన్, సాయికృష్ణ, నరేష్, స్రవంతి, బిందు పాల్గొన్నారు.

# విద్యార్థులు రాజ్యాంగం ఆవశ్యకతను తెలుసుకోవాలి

## - జడ్జి జడ్జి నీలిమ

<u>*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*</u>
విద్యార్థులు భారత రాజ్యాంగం ఆవశ్యకతను తెలుసుకోవాలని జడ్జి నీలిమ అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో స్థానిక పట్టణ కొత్తగూడెంలో ఉన్న ఏ పవర్ హౌస్ బస్తీలోని పోస్టు మెట్రిక్ ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆమె సందర్శించారు. రాజ్యాంగ దినోత్సవం వారోత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా న్యాయమూర్తి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సభ్యులు మెండు రాజమల్లు, ఎండీ సాధిక్‌పాషా, తోట మల్లేశ్వరరావు, కాసాని రమేష్, హాస్టల్ వార్డెన్ మంగి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గొత్తికోయలు భారతీయులే... జీవించే హక్కు కాలరాయొద్దు

<u>*చంద్రుగొండ, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*</u>
ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన ఆదివాసీ గొత్తికోయలు భారతీయులేనని, వారిని బహిష్కరించాలనడం రాజ్యాంగ విరుద్ధమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదివాసీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు భారత పౌరులకు ఉందన్నారు. నాగరికతకు దూరంగా నివసిస్తున్న ఆదివాసీల విద్య, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు భూక్యా రమేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దిన్ని వేణు, దాసరి సీతారాములు, చీదర ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# చైతన్య కళాశాలను తనిఖీ చేసిన డీఐఈవో

<u>*ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 2, ప్రభాతవార్త :*</u>



ఖమ్మం నగరంలోని శ్రీ చైతన్య ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె రవిబాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్షిక తనిఖీలలో భాగంగా కళాశాలలో మరుగు దొడ్లు, పరిసరాలను, కళాశాల స్దితిగతులను ఆయన పరిశీలిం చారు. విద్యార్ధులతో మాట్లాడి వాటిలో విద్య పట్ల చైతన్యం కలిగేలా మనోధైర్యం కల్పించారు. కళాశాలకు సంబందించిన రికార్డులను తనిఖీ చేశారు.

# అయితం వెంకటేశ్వర్‌రావు అంత్య క్రియల్లో పాడే మోసిన భట్టి

<u>*కార్పొరేషన్ ప్రభాతవార్త*</u>



స్వాతంత్ర సమరయోధులు తామరపత్ర గ్రహిత కాంగ్రెస్ సీనియర్‌నాయకులు అయితం వెంకటేశ్వర్‌రావు అంత్యక్రియలు శుక్రవారం కాల్వఒడ్డు సమీపంలో గల శ్మశాన వాటికలో శుక్రవారం ముగిశాయి. అంత్యక్రియల్లో సీఎల్పి లీడర్ మల్లుభట్టి విక్రమార్క పాల్గొని నివాళులు అర్పించి శ్మశాన వాటిక వరకూ పాడె మోశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వెంకటేశ్వర్‌రావుతో ఉన్న అనుబంధం ఎన్నటికీ చెరిగిపోనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్‌జావేద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వర్‌రావు, పుచ్చకాయల వీరభద్రం, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పల అగ్నిపునీతం

## - పాల్గొన్న జిల్లా ఎస్పీ వినీత్

<u>*సుజాతనగర్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*</u>



అయ్యప్పల అగ్నిపునీతం అయింది. మండలంలోని నాయకులగూడెం గ్రామంలోని శబరినగర్‌లో అయ్యప్పల అగ్నిపునీతం మహాపడిపూజ అంగరంగ వైభవంగా గురువారం రాత్రి జరిగింది. ఎంతో భక్తి శ్రద్దలతో శివస్వాములు అయ్యప్ప స్వాములు, ఆంజనేయస్వామి భవాని దీక్షా పరులు అధిక సంఖ్యలో పాల్గొని నిప్పులపై నడిచారు. 18 మెట్లతో పడి మంటపం రంగురంగుల పూలతో అరటి దొప్పలతో విద్యుత్ దీపాలంకరణతో అందంగా ముస్తాబు చేశారు. దేవుని భజన పాటలు పాడుతూ స్వాములంతా భక్తి పారవసంలో మునిగిపోయారు. అర్చకులు చొప్పకట్ల జనార్ధన్ శర్మ అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా నర్విహజంచారు. ఈ పూజల్లో జిల్లా ఎస్పీ వినీత్, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, నాగ సీతారాములు పాల్గొన్నారు. ఎస్సై తిరుపతిరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చేశారు.




## సర్వే మజ్దూర్ పోస్టులకు పరీక్ష

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్02:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పైలట్ కాలనీ ఎంవీటీసీ కార్యాలయం నందు శుక్రవారం అంతర్గత ఉద్యోగులకు సర్వేమజ్దూర్ పరీక్ష నిర్వహించారు. ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి షీల్డ్‌కవర్ తెరిచి ప్రశ్నాపత్రాన్ని అందజేశారు. ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సర్వే అధికారి శ్రీనివాసరావుల పర్యవేక్షణలో పరీక్ష నిర్వహించగా 90మంది అభ్యర్థులకు గాను 75మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల జాబితాను సాయంత్రం ఏరియా జీఎం కార్యాలయం నోటీస్‌బోర్డు ద్వారా తెలియజేశారు. ఎంవీటీసీ అడిషనల్ మేనేజర్ లక్ష్మణ్, సీనియర్ పీవో శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్, రాజు, ఠాకూర్, అఫ్రీన్‌నాజ్, కళ్యాణి, కృష్ణమోహన్, సుశీల, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో జీఎం ఆఫీస్‌ను జయప్రదం చేయాలి

**- మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్ల సంఘం నాయకులు ఎస్డీ.నాసర్‌పాషా**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్02:*



సింగరేణి వ్యాప్తంగా వివిధ ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న మణుగూరు ఏరియాలో ఛలో జీఎం ఆఫీస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈపీ పరేటర్ల సంఘం నాయకులు ఎస్డీ.నాసర్‌పాషా అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఈపీ ఆపరేటర్ల సమస్యలపట్ల నిర్లక్ష్యధోరణి అవలంభిస్తుందన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈపీ ఆపరేటర్ల సూటబుల్‌జాబ్ సమస్య పరిష్కారానికి కమిటీవేశారని, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సెంట్రల్ సమక్షంలో గుర్తింపు, జాతీయ కార్మికసంఘాలకు లిఖితపూర్వక అగ్రిమెంట్ ఇచ్చారన్నారు. అయినప్పటికీ చర్యలు ప్రారంభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలపై 3వ తేదీన సాయంత్రం ఛలో జీఎం ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

## ఓటరుగా నమోదు చేసుకోవాలి

**ఎంపీపీ రేగా కాళిక**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ఎంపీడీవో,పీసా కమిటీ ఆధ్వర్యంలో కరకగూడెం మండల కేంద్రంలో ఓటరు కార్డు నమోదు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ రేగా కాళిక పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోజనులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు.వచ్చే ఏడాది జనవరి ఒకటి నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ అర్హులన్నారు తప్పనిసరిగా ఓటరు కార్డును నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని.ధరఖాస్తు చేసుకునే వారు 10వ తరగతి మార్కుల్ల మెమో,ఆధార్‌జిరాక్స్‌లతోపాటు పాస్‌ఫోటో జతచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పీసా కమిటి మండల అద్యక్షుడు గొగ్గల రవి,ఎంపీడీఓ శ్రీను,ఎంపీఓ సురేందర్ రెడ్డి,కరకగూడెం సర్పంచ్ ఊకే రామనాథం,రావుల రవి,తధితరులు పాల్గొన్నారు.

# కొండాపురం అండర్‌గ్రౌండ్ మైన్ పున:ప్రారంభం

**- మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్02:*

మణుగూరు ఏరియాలో కొండాపురం అండర్‌గ్రౌండ్ మైన్ పున:ప్రారంభించడం శుభపరిణామమని, కంటిన్యూస్‌మైనర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం కేపీయూజీ మైన్ బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ మైన్ పున:ప్రారంభం కావడంతో ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యం



మరింత పెరుగుతుందన్నారు. నాణ్యతగల గ్రేడింగ్ బొగ్గు ఉన్నందున రానున్న రోజుల్లో ఏరియాకు కీర్తిప్రతిష్టలు రానున్నాయన్నారు. ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సమిష్టికృషితో బొగ్గు అధికోత్పత్తికి కృషిచేయాలన్నారు. తొలుత ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైన్ ఏజెంట్ జి.నాగేశ్వరరావు, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(ఈఅండ్ఎం) ఫిజిరాల్డ్, ప్రాజెక్టు ఇంజినీర్ రవీందర్, మేనేజర్ బి.వెంకటేశ్వర్లు, ఎస్ఎంఎస్ ప్రాజెక్టు అధికారి సీవీ.రెడ్డి, సేఫ్టీ అధికారి మధుబాబు, సర్వే అధికారి సర్వర్‌నబీ, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్, టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ వి.ప్రభాకర్‌రావు, అబ్దుల్ రవూఫ్, ఫిట్‌సెక్రెటరీ ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు డబల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని వినతి

*మణుగూరు క్రైమ్,డిసెంబర్ 02 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని కమలాపురం గ్రామస్తులు ప్రతి ఏడాది గోదావరి వరదల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనీసం తినడానికి తిండిలేక ఉండడానికి ఇల్లు లేక చిన్నారులతో,వృద్దులతో నానా అవస్థలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం మెట్ట ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను కేటాయించి డబల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు గురిజాల గోపి శుక్రవారం తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. వరద ముంపు బాధితుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ నాగరాజు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. బూర్గుల నర్సయ్య, మాజీ ఎంపిటిసి ముక్కెర లక్ష్మణ్,వావిలాల నర్సయ్య, సతీష్, షరీఫ్, కిషన్‌నాయక్,భూలక్ష్మీ,కుంజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు మున్సిపాలిటీ సమస్యలపై పాదయాత్ర

**- మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ, సామాజిక కార్యకర్త కర్నె రవి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్02:*

మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీగా మార్చాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీలోని సమస్యలపై మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ, సామాజిక కార్యకర్త కర్నె రవి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 2వరోజు శుక్రవారం అన్నారం, బెస్తగూడెం, కోటకట్ట, విఠల్‌రావునగర్ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణుగూరు మున్సిపాలిటీలో అనేకరకాల సమస్యలు ఉన్నాయని, ప్రజలు అనేక ఇబ్బందులుపడుతున్నారన్నారు. మున్సిపాలిటీ అవడంవలన ఉపాధిహామీ పథకం పనులు లేకుండాపోయాయని, ఎన్నికలు నిర్వహించకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఇష్టంవచ్చినట్లు ఇంటి పన్నులు పెంచారని, అభివృద్ధి ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు మున్సిపాలిటీని గ్రామపంచాయతీగా మార్చాలని వినతిపత్రాలు అందజేస్తున్నారన్నారు. అన్నిసమస్యలను నివేధికగా తయారుచేసి రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునరెడ్డి, బండి జగదీష్, రమేష్, నగేష్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థికి లయన్స్‌క్లబ్ ఆఫ్ లెజెండ్స్ చేయూత

**-నిరుపేద వర్గాల చదువుకు నిరంతరం సహకరిస్తాం**

**-రీజన్ చైర్మన్ ఎంజెఎఫ్ లయన్ గంటా రమేష్‌బాబు,లయన్ దయానిధి వసంత చార్యులు**

*మణుగూరు రూరల్,డిసెంబర్ 02 ప్రభాతవార్త:*



సామాజిక సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ ఆఫ్ లెజెండ్స్ అన్ని వేళలా ముందుంటోందని పేద విద్యార్థులకు,అట్టడుగు నిరుపేద వర్గాల చదువుకు నిరంతరం సహకరిస్తామని లయన్స్ లెజెండ్స్ రీజన్ చైర్మన్ ఎంజెఎఫ్ లయన్ గంటా రమేష్‌బాబు,అధ్యక్షులు లయన్ దయానిధి వసంత చార్యులు అన్నారు. విద్యార్థినీ.. ఖమ్మం మమత హాస్పిటల్‌లో బిఎస్‌సి నర్సింగ్ సిటు సంపాదించి చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దళిత బిడ్డకు లయన్స్‌క్లబ్ లెజెండ్స్ గంటా రమేష్ బాబు శుక్రవారం రూ.17వేలు ఆర్థికసాయం అందజేశారు. మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామానికి చెందిన రసమల్ల ప్రశాంతి (తండ్రి సైదులు హ్యాండీ క్యాప్డ్) వైద్యవిధ్యను అభ్యసించడానికి ఆర్థికసాయం కావాలని లయన్స్ గంటా రమేష్‌ను కోరగా వెంటనే స్పందించిన ఆయన తన స్నేహితులతో,మణుగూరు లయన్స్‌క్లబ్ ఆఫ్ లెజెండ్స్ డిస్టిక్ 320 సహకారంతో విద్యార్థినికి ఆర్థికసాయం అందజేశారు. తమ కూతురి చదువుకు స్పందించి మానవతా దృక్పథంతో లయన్స్ లెజెండ్స్ అందించిన చేయూతకు విద్యార్థిని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కుటుంబం ఆర్థిక పరిస్థితిలో ఉందని దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించాలని వారు కోరుతున్నారు. దాతలు మణుగూరు క్లబ్ అధ్యక్షులు దయానిధి వసంత చార్యులు,జోన్ చైర్మన్ 1 లయన్స్ దుస్సా సమ్మయ్య,సిడిజి కాపా మురళి కృష్ణ,యారాల ప్రభాకర్‌రెడ్డి,నాదెండ్ల ముత్యాలరావు,కుడితిపూడి వెంకటేశ్వరరావు, తిరునగరి శారద,కోడే సతీష్,చలపతిరావు,భాస్కర్‌రావు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మొదలైన మావోయిస్టు పీఎల్‌జీఏ వార్షికోత్సవాలు

*పినపాక ప్రభాతవార్త:*



మావోయిస్టు పీఎల్‌జీఏ వార్షికోత్సవాలు శుక్రవారం నుంచి మొదలైన నేపథ్యంలో పినపాకలో ఏజెన్సీ ఇబయ్యారం పోలీసు సర్కిల్ ఆధ్వర్యంలో అప్రమత్తమైంది. పోలీసు ప్రత్యేక బలగాలు ఒకవైపు అడవిని జల్లెడ పాడుతూనే మరోవైపు రహదారులపై వాహనాల తనిఖీలు ముమ్మరం చేస్తున్నాయి. బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ ఆధ్వర్యంలో అనుమాస్పదంగా ఉన్న ప్రాంతాల ప్రజలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిస్టు పార్టీ ప్రతి ఏటా డిసెంబర్ 2 నుంచి 8 వరకు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పేరుతో వార్షికోత్స వాలను నిర్వహిస్తుందని ఈ నేపథ్యంలో దాడులకు పాల్పడే ఘటనలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి విధ్వంస ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. పోలీసు శాఖ ప్రత్యేక బలగాలు ఇప్పటికే అడవిని జల్లెడ పడుతున్నాయన్నారు. పోలీసు సిబ్బంది, సిఆర్పిఎఫ్ ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ నిర్మూలనపైనే దృష్టి: ఛైర్మెన్

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందు పురపాలకాన్ని రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఆదర్శ పురపాలకంగా తీర్చిదిద్దేద్దుకు చేస్తున్న కృషికి పట్టణ ప్రజలు సైతం సహాయ సహకారాలు అందించాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు స్వచ్ఛ సర్వేక్షణ్ 2022-23పై ఇల్లెందు పురపాలక కార్యాలయంలో పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 2022-23లో బాగంగా తడ, పొడి చెత్తపై ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు అదే విధంగా పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలనకు కట్టుదిట్టమైన ప్రణాళికలను రూపొందించామని ప్రజలు సైతం ఏ చిన్నపాటి కార్యానికైనా ప్లాస్టిక్ గ్లాసులను, ప్లేట్లను వినియోగించవద్దని తెలిపారు. తడి, పొడి చెత్తతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని ఇళ్లలో సైతం సమూలంగా రూపుమాపేందుకు ప్రత్యేక



అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని అన్నారు. ఇప్పటికే ఇల్లెందు పురపాలకం ఉత్తమ పురపాలకంగా అవార్డును పొందిన నేపథ్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్-23లో సైతం ముందుండాలన్నదే తమ ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అదే విదంగా ఇల్లెందు పురపాలకం పరిధిలో ఖాళీ స్థలాలు కలిగి ఉన్న వారికి ప్రభుత్వం రూ.3లక్షలు ఇవ్వనున్న నేపథ్యంలో దరఖాస్తులు చేసుకునే వారందరి ఖాళీ జాగాలన్నింటిలో ఎటువంటి పిచ్చిమొక్కలు లేకుండా చెత్తాచెదారం ఉండకుండా శుభ్రం చేసుకోవాలని సూచించారు. లేని పక్షంలో కాంట్రాక్టు పద్దతిలో వాహనాలను ఏర్పాటు చేసి సిబ్బంది తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడితే అయ్యే ఖర్చుకు డబుల్ వసూల్ చేస్తామని పేర్కొన్నారు. అదే విధంగా పాత ఇళ్లను కూల్చి కొత్తఇళ్లను కట్టే సమయంలో వచ్చే మట్టి, ఇటుకలను ఇష్టానుసారంగా రోడ్లపై వేస్తున్నారని అలా చేస్తే పురపాలకం వారు చర్యలు తీసుకుంటారని వాటిని తొలగించాల్సిన బాధ్యత ఇంటి యజమానిదేనని స్పష్టం చేశారు. కమిషనర్ అంతే కాకుండా వార్డుల వారీగా ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ఏ వార్డు పారిశుద్ధ్యం పరంగా మెరుగ్గా ఉంటుందో ఆ వార్డుకు రూ.10వేలు మొదటి బహుమతిగా ద్వితీయ బహుమతిగా రూ.5వేలు నజరానా ఇస్తామని ప్రకటించారు. ఇక హోటళ్లు సైతం జీరో వేస్టేజ్, ప్లాస్టిక్ నిషేధానిన పాటిస్తూ పారిశుద్ధ్యం లోపం లేకుండా ఉంటే వారికి సైతం రూ.10వేల నజరానా చెల్లిస్తామని అన్నారు. ప్రజలందరూ ఇల్లెందు పురపాలకానికి సహకరించి స్వచ్ఛ ఇల్లెందుగా అగ్రగామిగా నిలిపేందుకు నడుంబిగించాలని పేర్కొన్నారు.

# నూతన విద్యావిధానంతో గిరిజన విద్యావ్యవస్థ ప్రశ్నార్ధకమే

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ఒకే విద్యావిధానం పేరుతో తీసుకొస్తున్న నూతన విద్యావిదానంతో గిరిజన విద్యావ్యవస్థ ప్రశ్నార్ధకంగా మారే అవకాశముందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా సురేశ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సుదిమళ్ల గిరిజన కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమినార్‌లో మాట్లాడారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యావిదానంతో లాభం కంటే నష్టాలే ఎక్కుఉన్నాయన్నారు. ఇప్పటికే గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికే విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లోని కళాశాలల్లో విద్యాప్రమాణాలను, సౌకర్యాలను మెరుగు




పరచకుండా నూతన విద్యావిదానాన్ని ప్రవేశపెడితే గిరిజన ప్రాంత విద్యార్థులు పూర్తిగా విద్యకు దూరమయ్యే అవకాశం లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భాజపా ప్రభుత్వం విద్యారంగానికి కాషాయ రంగు పులుమాలని చూస్తుందని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎంతో మంది మేథావులు, ప్రభుత్వాలు వేసిన కమిషన్లు గిరిజన ప్రాంతాల్లోని విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేయాలని సూచించినప్పటికీ ప్రభుత్వం మాత్రం ఏమాత్రం పట్టించుకోకపోవడం భాదాకరమన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడే ఎస్ఎఫ్ఐ రానున్న రోజుల్లో నూతన విద్యావిధానం రద్దు - శాస్త్రీయ విద్యకై కదం తొక్కాలనే నినాదంతో ఈ నెల 13 నుంచి 16వ తేదీన వరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు భయ్యా అభిమన్యు, వెంకటేశ్, కుమార్, కిషన్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్ల సమస్యకై సిఐటియూ పోరాటం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

బిల్డింగ్ వర్కర్స్, పెయింటర్స్ సమస్యలపై సిఐటియూ నిరంతరాయంగా పోరాటం చేస్తుందని సిఐటియూ అనుబంద బల్డింగ్ యూనియన్ నాయకులు అబ్దుల్ నభి అన్నారు. శుక్రవారం సిఐటియూ కార్యాలయంలో పలువురు పెయింటర్స్ యూనియన్‌లో చేరిన సందర్భంగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ వర్కర్స్‌వెల్ఫేర్‌బోర్డు నిధులను ధారిమల్లించిందని ఆరోపించారు. వెల్ఫేర్ బోర్డు స్థానంలో కేంద్ర ప్రభుత్వ స్కీంకిందకు తెచ్చి వెల్ఫేర్ బోర్డును తొలగించాలని కుట్రలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వెల్ఫేర్ బోర్డు రద్దును సిఐటియూ అడ్డుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. బిల్డింగ్, పెయింటర్స్ కార్మికులకు ఫించన్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లతో పాటు ప్రభుత్వ పరంగా అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలను వర్తింప చేస్తూ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూకట్ల శంకర్, తాళ్లూరి కృష్ణ, మమమూద్, లక్ష్మిణ్‌పాసీ, రాము, సామ్యా, సత్యనారాయణకోరి, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2,3,4 పోటీ పరీక్షలకు హరిప్రియ ఫౌండేషన్ ఉచిత శిక్షణ

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరిప్రియ ఫౌండేషన్ ద్వారా గ్రూప్ 2,3,4 పోటీ పరీక్షల్లో పాల్గొనే వారికోసం ఉచిత శిక్షణ, భోజన సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం పేర్కొన్నారు. హరిప్రియ ఫౌండేషర్ ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకై శిక్షణ పొందిన వారిలో రాష్ట్రంలోనే హరిప్రియ ఫౌండేషన్ ద్వారా శిక్షణ పొందిన వారు ఉండటం హర్షణీయమన్నారు. అదే స్పూర్తితో గ్రూప్స్‌కు ప్రిపేరయ్యే వారి కోసం హరిప్రియ ఫౌండేషన్ ద్వారా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విశాలమైన తరగతి గదులు, ఉచిత భోజన వసతి, అన్ని సౌకర్యాలతో హరిప్రియ ఫౌండేషన్ ద్వారా శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణ తరగతులకు హాజరుకావాలనుకునే వారు డిశంబర్ 2వ తేదీ నుంచి 12వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న చివరి తేదీ తర్వాత తరగతుల నిర్వహణ తేదీని ప్రకటించనున్నట్లు తెలిపారు.

## పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

**మేళ్ళచెరువు డిసెంబర్ 02 ప్రభాతవార్త**

మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో శనివారం ప్రచార జాతా సభలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షు లు సోమయ్య మాట్లాడుతూ పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రచార జాతా లో జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, దస్తగిరి, శ్రీనివాస్, గోస్వామి, గోవిందరావు, శ్రీనివాసరెడ్డి, అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, హేమలత, ఝాన్సీ, సాం బయ్య, నరి సింహారావు, పాల్గొన్నారు.




## అనారోగ్యంతో వ్యక్తి మృతి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని బిల్లుడుతండాలో గ్రామంలో అనారోగ్యంతో లావుడ్యా చంద్రు మృతి చెందాడు. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షుడు వి. హతిరాంనాయక్ మృతి చెందిన కుటుంబానికి పరామర్శించి, పార్థీవ దేహనివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర గలక, ఎంపీటీసీ భూక్య శంకర్‌నాయక్, మాజి ఎంపీటిసి సురేష్, నాయకులు కోరం సురేందర్, రవి, ఈది గణేష్, సతీష్, లైవ్ మండల అద్యక్షుడు బి. సురేష్, తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు నమోదు చేసుకోవాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటుహక్కుకై పేరును నమోదు చేసుకోవాలని టేకులపల్లి సర్పంచ్ బోడ సరిత అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటుహక్కు వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు భానుచందర్, కోఅప్షన్ సభ్యులు హాజీ, పంచాయతీ కార్యదర్శి ఎల్ కిరణ్, పంచాయతీ సిబ్బంది మూడు బిచ్చు, గ్రామస్తులు భాస్కరచారి, ధరావత్ సురేష్, సునిల్, రాములు, అంగన్‌వాడీ టీచర్ ఇందిరా, ఫీల్డ్ అసిస్టేంట్ సరిత, ప్రశాంత్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## 5న సంధాని సంతాపసభ

**గుండాల, డిసెంబరు 2 ప్రభాతవార్త :**

తెదేపా జిల్లా నాయకులు, గుండాల ఎంపిటిసి యస్‌కె సంధాని సంతాపసభ ఈ నెల 5న మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు తోలెం సాంబయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 26న గుండె పోటుతో మరణించిన విషయం విదితమే సంతాప సభకు శ్రేయోభిలాషులు, మిత్రులు, టిడిపి శ్రేణులు, బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మణుగూరుకు బస్సు పునప్రారంభం

**గుండాల, డిసెంబరు 2 ప్రభాతవార్త :**

గుండాల నుండి మణుగూరుకు టియస్ ఆర్‌టిసి మణుగూరు డిపో నుండి బస్సు సర్వీసును శుక్రవారం పునప్రారంభించారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆర్‌టిసి డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు సర్వీసును ప్రారంభించడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేసున్నారు. గుండాల-మణుగూరు వెళ్ళే రహదారి సక్రమంగా లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే బస్సు సర్వీసు నిలిచిపోతుంది. అసంపూర్తిగా ఉన్న రహదారి పనులు త్వరితగతిన పూర్తిచేసి నిరంతరాయంగా బస్సు సర్వీసు నడిచేవిధంగా ఎంఎల్ఏ చొరవ తీసుకోవాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# పోటీల్లో అంకంపాలెం విద్యార్థుల ప్రతిభ





దమ్మపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త: మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల కాలంలో నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం, జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్, కిన్నెరసానిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంటర్ సొసైటీ లీగ్‌లో ప్రతిభ కనబర్చడం జరిగింది. కాగా శుక్రవారం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయులకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి సోయం ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు బహుమతులు, ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో గల అంకంపాలెం ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు రంగోత్సవం ముంబాయివారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలలో 7 గోల్డ్ మెడల్స్, 6 సిల్వర్ మెడల్స్ సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. గత నాలుగు రోజులుగా కిన్నెరసానిలో జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ సొసైటీ లీగ్‌లో సత్తాచాటి 10మంది విద్యార్థులు వివిధ విభాగాలలో బహుమతులు సాధించడం, గత నెలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో కూడా ఐదుగురు విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించడం జరిగింది. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లు, డ్రాయింగ్ టీచర్ పట్టం రాంబాబు, కాకా భరత్, సోడెం గంగరాజు, ఉపాధ్యాయులు రమణ, శ్యామల, వెంకట రమణ, కృష్ణప్రసాద్, అనూష, నాగేంద్రమ్మ, రత్న, శ్రీను, లతదేవి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్

కామేపల్లి, ప్రభాతవార్త: కామేపల్లి తహశీల్దార్‌గా కోట రవికుమార్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ సుమారు 11నెలల పాటు తహశీల్దార్‌గా పని చేసిన జి.కృష్ణపై జాస్తిపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు దమ్మాలపాటి శేషమ్మ భూమి పట్టా విషయమై ఫిర్యాదులు వెలువడటంతో విచారణ చేసిన ఆర్డీవో కలెక్టర్‌కు నివేదిక అందించగా కలెక్టర్ విపి గౌతమ్ తహశీల్దార్‌పై సస్పెన్షన్ వేటు వేశారు. ఆయన స్థానంలో సింగరేణిలో పనిచేస్తున్న తహశీల్దార్ రవికుమార్‌ను ఇక్కడ నియమించారు. దీంతో ఆయన స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలకు అందుబాటులో ఉంటానని, రెవిన్యూ కార్యకలాపాలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందని, ధృవీకరణ పత్రాలను సకాలంలో జారీ చేయడం జరుగుతుందన్నారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్‌కు డీటీ టి.రవీందర్, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఏ.మౌనిక, కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా నూతన తహశీల్దార్



రవికుమార్‌ను అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి సతీష్ శాలువా కప్పి సత్కరించారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రాయల ఉపేందర్‌రావు, చిప్పలపల్లి రఘుపతి, మురళి, విజయ్‌కుమార్, వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

# తల్లాడ రేంజ్ పరిధిలో అటవీ శాఖ వాహనం దగ్ధం

**-ఉలిక్కిపడ్డ అటవీశాఖ అధికారులు**



తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 2: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అటవీ శాఖ రేంజ్ అధికారిని అత్యంత పాశవికంగా హత్యచేసిన సంఘటన మరువకముందే తల్లాడ అటవీ శాఖ రేంజ్ పరిదిలో సెక్షన్ అధికారి వాహనాన్ని తగులబెట్టిన సంఘటన పెనుబల్లి మండలం లింగగూడెం సెక్షన్ పరిదిలో శుక్రవారం 6గంటల సమయంలో జరగటంతో అటవీ సిబ్బంది దిగ్భ్రాంతికి లోనయ్యారు. పోడు భూములకు పట్టాల విషయంలో ఆదివాసీలకు, అటవీశాఖ సిబ్బంది మధ్యలో ఘర్షణ వాతావరణం నెలకొని ఉద్రిక్తతలకు దారితీస్తున్న నేపథ్యంలో నెల రోజుల క్రితం తల్లాడ రేంజ్ పరిధిలోని కనకగిరి గుట్టల సమీపంలో అటవీశాఖా అధికారులకు వెంకట్రాముడు తండా ప్రజలకు ఘర్షణ వాతావరణం నెలకొనటంతో అటవీ శాఖ అధికారులను ముచ్చెమటలు పట్టించిన గిరిజనులు సంఘటన మర్చిపోకముందే స్తానిక రేంజ్ పరిధిలోని లింగగూడెం సెక్షన్ అధికారి కాలు, బీట్ అధికారితో పాటు మరికొందరు వాచర్లు లింగగూడెం సెక్షన్ పరిధిలోని అడవీలో కొందరు అడవి జంతువులకు విద్యుత్ వైర్లు అమర్చిచినట్లు సమాచారం రావడంతో వెళ్లి వాటిని స్వాదీనం చేసుకుని తిరిగి వస్తుండగా సమీపంలోని పారెస్ట్ సెక్షన్ అధికారి కాలుకు చెందిన ద్విచక్రవాహానాన్ని గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఒక్కసారి అటవీ శాఖ అధికారులు ఉలిక్కిపడ్డారు. ఎపుడు ఏం జరుగుతుందో తెలియని పరిసి_తి నెలకొందని, ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసులకిచ్చినట్లు ఆయుధాలు తమకు కూడా ఇవ్వాల్సిన పరిస్తితి ఏర్పడిందని, లేనిచో అడవులకెళ్లే పరిస్థితి ఉండబోదని ఓ అటవీ శాఖ ఉన్నతాదికారి ప్రభాతవార్తతో వాపోయారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం



కల్లూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త: కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలయందు గత రెండు రోజులు వివిధ విభాగల్లో క్రీడలు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ కుతుంబాక శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పీఓ అతహర్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో విజేతలకు శుక్రవారం తోపుదు బండి ఫౌండేషన్ చైర్మన్ సాధిఖ్ అలీ చేతుల మీదుగా రూ. 15 వేలు అందించడం జరిగిందని, అలాగే పసుమర్తి చందర్‌రావు కళాశాలకు రూ. 5,000/-లు విలువచేసే సౌండ్ బాక్సులను ఎన్ఎస్ఎస్ యూనిట్‌కు అందించడం జరిగిందని తెలిపారు. ఎన్ఈఈటి, ఎంసెట్ చదివే పేద విద్యార్థులకు ఫ్రీగా కోచింగ్ ఇప్పిస్తానని ఈ సందర్భంగా సాధిఖ్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. తిరుపతిరావు, డి. ప్రమీల, కె. శ్రీనివాసరావు, బి. వీరభద్రం, కె. కిరణ్‌కుమార్, కె. వరలక్ష్మి, జేవీఎల్. ప్రసన్న, జి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్ రద్దు వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరం

పెన్‌పహాడ్, డిసెంబర్ 02, ప్రభాతవార్త: ఈ ఆర్థిక సంవత్సరం నుండి 8వ తరగతి లోపు చదువుతున్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈ బీసీ పేద విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్ షిప్ ఇవ్వబోమని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించటం సరైనది కాదని తక్షణమే ఈ ప్రకటనను వెనుక్కు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ క్రిష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అశ్వారావుపేట వార్త



## కొండరెడ్ల పోషకాహార మొక్కలు, విత్తనాలు పంపిణీ



అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం ఆధ్వర్యంలో కొండరెడ్ల గ్రామాల్లో పోషక విలువలు పెంచేందుకు గాను పండ్ల మొక్కలను, కూరగాయల విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం దమ్మపేట మండలంలోని పూసుకుంట గ్రామంలో ఒక్కో ఇంటికి మామిడి, జామ, పనస, నేరేడు, అంజీర, సీతాఫలం, నిమ్మ, మునగ, కరివేపాకు తదితర పోషకాహార ఉద్యాన మొక్కలను, ఎరువులను పంపిణీ చేశారు. అంతే కాకుండా పెరటితోటలలో మొక్కలు నాటడం, ఎరువులు వేయు విధానం, నీరు కట్టు విధానంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం సిబ్బంది మాట్లాడుతూ గిరిజన సమూహాలైన కొండరెడ్ల గ్రామంలలో రక్తహీనత, పోషకాహార సమస్యలు ఉన్నట్లు గుర్తించిన రాష్ట్ర గవర్నర్ తమిళిసై వారికి పోషకాహార విలువలను పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వ విద్యాలయ జోనల్ హెడ్ డాక్టర్ టి సురేష్ కుమార్, ఉద్యాన పరిశోధన స్థానం అశ్వారావుపేట శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ విజయకృష్ణ, డాక్టర్ ఎస్ మల్లేష్, సిబ్బంది కట్టా సుబ్బారావు, హుస్సేన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి దేవాలయంలో అన్నదానం



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయంలో అమ్మవారికి పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అలంకరణలు జరిపారు. మద్యాహ్నం అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో దేవస్తాన అధ్యక్షులు ముత్తా సుమాకర్, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ప్రత్యేక ఓటర్ నమోదు

కల్లూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గ్రామపంచాయితీ, పాఠశాల ఆవరణలో శని, ఆది వారములలో ప్రత్యేక ఓటర్ నమోదు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. ఈ రెండు రోజుల పాటు బూత్ అధికారులు ఓటర్ నమోదు సహకరిస్తారని తెలిపారు. ఓటర్ నమోదు చేర్పులు, మార్పులకు ప్రత్యేకజరిగిందని, ప్రతి కుటుంబ సభ్యులు తమ ఓటు ఉన్నదో లేదో ఓటర్ల జాబితాలో పరిశీలించుకోవాలని అన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమానికి రాజకీయ పార్టీలు, యువత సహకరించాలని కోరారు. రానున్న సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని, ఈ ఓటర్ జాబితాకు ప్రత్యేకత ఉంటుందని, కావున 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్ నమోదు చేయించుకోవాలని కోరారు. గ్రామాలలో బిఎల్వోలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# ఇష్టపడి చదివితే ఉన్నత స్థానం పొందవచ్చు : ఎస్ఐ





కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 2

విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత స్తానాన్ని పొందవచ్చని కారేపల్లి ఎస్ఐ పి రామారావు అన్నారు శుక్రవారం కారేపల్లిలో గల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ బాలికల చదువు సమాజానికి వెలుగు నిస్తుందని విద్యలో మగ, ఆడ అనే బేదం అనేది ఉండదని అన్నారు. గురుకులాల్లో చదివే విద్యార్థులకు భద్రత, భరోసా ఉంటుందన్నారు. నేడు ప్రభుత్వాలు విద్యపై మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా బోధించటం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువుపైనే దృష్టి పెట్టి విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను అధిగమించాలన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా భయపడకుండా సమాచారం ఇవ్వాలని దానిపై తక్షణమే చట్ట ప్రకారం చర్య తీసుకుంటామన్నారు. మహిళల రక్షణకోసం నేడు ఎన్నో చట్టాలు వచ్చాయని వాటిని పరిరక్షించటం తమ బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎస్ఐను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కందాల లిల్లి, వైస్ ప్రిన్సిపాల ఆశాలత, మేరీ పాల్గొన్నారు.

# వైరా-జగ్గయ్యపేట రహదారికి మరమ్మత్తులు చేపట్టాలి: సిపిఐ





వైరా,డిశెంబర్02,ప్రభాతవార్త:

వైరా-జగ్గయ్యపేట రహదారికి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో రోడ్లపై ఏర్పడిన గుంతల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఆధ్వర్యంలో సిపిఐ బృందం సోమవరం సమీపంలోని రోడ్లపై ఏర్పడిన గుంతల వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని నెలలుగా రోడ్లు పాడైపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణానికి ప్రమాదరకంగా మారాయని, అడుగుకు ఒక గుంత ఏర్పడటం వలన ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనాననరు. టిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్లపై దృష్టి సారించలేదని, నిత్యం వైరా-జగ్గయ్యపేట రహదారిపై ప్రజాప్రతినిధులు పర్యటిస్తున్నారని, రోడ్లపై ఏర్పడిన గుంతలు వారికి కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రమాదకరంగా మారిన వైరా-జగ్గయ్యపేట రహదారికి మరమ్మత్తులు చేపట్టి ప్రాణాలు పోకుండా ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, గంజినబోయిన తిరుమలయ్య, షేక్ షరీఫ్, మూట కొండా, కొండా రామక్రిష్ణ, మోదుగు వెంకటయ్య, దిబ్బల క్రిష్ణ, సైదులు, లక్ష్మయ్య, నారాయణ, రాంబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

## హరినాథ్‌ను పరామర్శించిన నందిని



వైరా,డిశెంబర్02,ప్రభాతవార్త:

జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మేనల్లుడు హరినాథ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మధిర శాసనసభ్యులు మల్లు భట్టీవిక్రమార్క సతీమణి మల్లు నందిని శుక్రవారం హాస్పిటల్‌కు వెళ్లి పొదిలి హరినాథ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మల్లు నందిని వెంట పలువురు జిల్లా కాంగ్రేస్ నాయకులు ఉన్నారు.

## హరిత పంచాయతీలుగా తీర్చిదిద్దమే లక్ష్యం

### పనులను వేగవంతంగా నిర్వహించండి....

కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త: ప్రతి పంచాయితీలో ప్రతిష్టాత్మకంగా నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కల పెంపకాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవీఎస్ అన్నారు.కామేపల్లి మండలం గోవింద్రాల,పొన్నెకల్లు పంచాయితీల్లో శుక్రవారం పర్యటించి మొక్కల పెంపకానికై నిర్వహిస్తున్న బ్యాక్ ఫిల్లింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పలు సలహాలు, సూచనలు చేశారు.పనులను మరింత వేగవంతంగా నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ విషయమై పంచాయితీ సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అన్ని పంచాయితీలను హరిత పంచాయితీలుగా అభివృద్ధి, ఆదర్శ పంచాయితీలుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా రేయింబవళ్ళు కృషి చేస్తున్నట్లు తెలిపారు.హరితహారం విజయవంతం అందరి బాధ్యతన్నారు.మానవాళి మనుగడకు మొక్కలే మూలాధారమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ బానోతు రవి, కార్యదర్శులు గుగులోత్ నెహ్రూ, విజయ, ఉపాధి కూలీలు, సిబ్బంది పాల్గొన్నారు.



## న్యూలిటిల్ ఫ్లవర్స్‌లో ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం



వైరా,డిశెంబర్02,ప్రభాతవార్త:

వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా చార్లెస్ బాబ్బేజ్ ఆవిష్కరించిన అద్భుత ఆవిష్కరణ కంప్యూటర్ యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ క్విజ్ పోటీలు, కంప్యూటర్ డాక్యుమెంటరీ, పిపిటిని విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ భూమేష్, కుర్రా సుమన్ మాట్లాడుతూ మనిషి దయనందిని జీవితంలో కంప్యూటర్ భాగమైందని, ఉదయం నుంచి పడుకునే వరకు కంప్యూటర్‌ను ఉపయోగించి అనేక రకాల పనులు సులభంగా చేసుకుంటున్నామని, యావత్ ప్రపంచమే కంప్యూటర్ వెంట పరుగులు పెడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, భువనప్రసాద్, నర్సింహారావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇంటర్ సొసైటీలీగ్ పోటీల్లో టిఎంఆర్ఐఇఎస్ విద్యార్థుల ప్రతిభ



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 2

ఐటిడిఎ పరిధిలో గల ఇంటర్ సొసైటీ లీగ్ పోటీలలో కారేపల్లికి చెందిన టిఎంఆర్ఐఇఎస్ విద్యార్థులు తమ ప్రతిభను చాటి రెండు రజిత, రెండు కాంస పతకాలను సాదించినట్లు కళాశాల ప్రిన్సిపాల ఎం శైలజ తెలిపారు. కారేపల్లి గురుకుల పాఠశాలలో గురువారం ఆమె మాట్లాడుతూ నవంబర 28,29,30 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసానిలో 7 గురుకుల పాఠశాలలకు సంబందించి సొసైటీ లీగ్ పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీలలో మైనార్టీ సొసైటీకి చెందిన 204 మంది వి ద్యార్థులు పోటీలలో పాల్గొనగా కారేపల్లి గురుకుల పాఠశాలకు చెందిన అక్షయ మొదటి సంవత్సర విద్యార్థినీ ఖోఖోలో కాంస్య పతకం, లక్ష్మీభవాని డిస్కస్ త్రోలో కాంస్య పతకం, బాల్ బాడ్మింటన్‌లో యాస్మిన్ వెండిపతకం, నస్రీన్ వెండి పతకాన్ని గెలుచుకున్నట్లు చెప్పారు. ఈ పోటీలలో కళాశాల నుండి 8 మంది విదా ్యర్థులు పాల్గొనగా నలుగురికి పతకాలు వచ్చాయని మరో నలుగరికి ప్రశంసాపత్రాలు అందించారని చెప్పారు. విద్యార్థులు తమ ప్రతిభను చూపి పతకాలు గెలుచుకోవడం పట్ల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుందని ప్రిన్సిపాల తెలిపారు. నేడు గ్రామీణప్రాంతం నుండి వచ్చే విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ పోటీలలో తమ ప్రతిభను చూపెడుతూ పతకాలు సాధిస్తున్నారని చెప్పారు.

## ఆలయ నిర్మాణపు పనులు త్వరగా పూర్తిచేయాలి



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 2

కాలజ్ఞాన ప్రదాత విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయాన్ని త్వరితగతిన పూర్తిచేసి విగ్రహ ప్రతిష్ట చేపట్టాలని ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల స్తపతి ఈశ్వరాచారి తెలిపారు. శుక్రవారం కారేపల్లిలో వీరబ్రహ్మేంద్ర స్వామివారి దేవాలయాన్ని ఎండోమెంటు అధికారి బీమవరపు సూర్యప్రకాష్‌తో కలసి పరిశీలించారు దేవాదాయ శాఖ, దాతల సహకారంతో నిర్మిస్తున్న ఆలయ పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. అదేవిదంగా ఆలయ అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు తమ్మోజు రామ్మూర్తి, వేమునూరి కోటాచారి, అద్దంకి వీరభద్రాచారి, పోలోజు రామాచారి, అనంతారపు వెంకటాచారి, వాసు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం...

**కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో బీపీ, షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి బ్యాగులను,మందులను పంపిణీ చేశారు. యిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ చర్యలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి.రవికుమార్, ఏఎన్ఎం చంద్రిక, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం



*సత్తుపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:*

పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లోగల ప్రభుత్వ పాఠశాలలో సింగరేణి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరానికి డాక్టర్ నర్సింహారావు హాజరై వైద్య పరీక్షలు నిర్వహించారు. కాలనీ ప్రజలకు బీపీ, షుగర్, జ్వరం తదితర వ్యాధులకు ఉచిత వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధరణి, ఈశ్వరి, సతీష్, శ్రీనివాస చారి, ఆరీఫా, పాఠశాల హెచెం తడిక మల్లప్రకాష్‌రావు, జిన్ని, మధీనాపాషా, ప్రభాకర్, కిషోర్ పాల్గొన్నారు.

## ప్రజా సేవే మా ధ్యేయం

### గ్రామంలో 100 బల్లలు వితరణ చేసిన వైస్ ఎంపీపీ



*సత్తుపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:*

ప్రజా సేవే మా ధ్యేయమంటూ మండల పరిధిలోని రామానగరం గ్రామ పంచాయతీకి ఆ గ్రామం వైఎస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) శుక్రవారం సుమారు 100 బల్లలను వితరణ చేశారు. ప్రజలకు అవసరాల నిమిత్తం మా వంతు సహాయం అందించడానికి మా కుటుంబం ఎళ్ల వేళలా ముందుటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్న జయరాజు, సత్యనారాయణ, సాయిలు, నర్సింహారావు, రాంబాబు, మధు, వెంకటరత్నం, నర్సింహులు, తదితరులున్నారు.

## నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



*సత్తుపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:*

ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం కాకర్లపల్లి గ్రామంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో వందలాది మంది నిరుపేదలు ఇళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎప్పుడు ఇస్తుందని ప్రశ్నించారు. సొంత స్థలాలు లేని పేదలకుస్థలంతో పాటు, సొంత స్థలం ఉన్న వారికి రూ. 5 లక్షలు ఇవ్వాలనిడిమాండచేశారు. ఒకొక్క ఇంట్లోనాలుగైదుకుటుంబాలు నిరవాముంటున్నాయని వారు నానా ఇబ్బందులు పడుతన్నారన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత నిత్యవసర ధరలు రోజు రోజుకు పెంచుతూ పేదల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. జీఎస్టీల పేరుతో పిల్లలు తాగే పాలపై కూడ విపరీతమైన ధరలు పెంచారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వంట గ్యాస్, డిజీల్, పెట్రోల్, నిత్యవసర వస్తువుల ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, వారాల కృష్ణకుమారి, బెజవాడ పద్మ, బెజవాడ లక్ష్మి, హెచ్ జయమ్మ, కాట వెంకట రమణ, బూరుగు శశిరేఖ, ఎస్‌కె. పకీర్‌బి, సాదు శ్రీను, కుర్రాడు రాజజేశ్వరి, నరేంద్ర, పిచ్చి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## 4న అన్నారుగూడెంకు సినీ హీరో సుమన్ రాక

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 2*

ఈనెల 4న మండలంలోని అన్నారుగూడెంకి చెందిన ప్రముఖ సినీ హీరో సుమన్ రానున్నట్లు దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు గుమ్మా నరేష్ తెలిపారు. 4న మధ్యాహ్నం 2 గంటలకు అన్నారుగూడెం హైస్కూల్ ఆవరణలో దర్శకరత్న దాసరి నారాయణరావు–దాసరి పద్మ దంపతుల స్మారకార్థం నిర్మించిన కళావేదికను సుమన్ ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ ఏ సండ్ర వెంకటవీరయ్య, రేలంగి నరసింహారావు సినీ రంగ ప్రముఖులు వస్తున్నారన్నారు.

## ఆరోగ్యమే మహా భాగ్యం ...!

### టీఎస్.ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్



*సత్తుపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:*

ఆరోగ్యమే మహా భాగ్యమని, ఆరోగ్యానికి మించిన ఐశ్వర్యం మరొకటి లేదని టీఎస్ .ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఏవి. గిరి సింహారావు అన్నారు. శుక్రవారం మెడికల్ హెల్త్ చాలెంజ్ ప్రోగ్రాం శిబిరానికి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మితో కలిసి శిబిరాన్ని సందర్శించారు. ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య పరిస్థిని అంచనా వేయడానికి ఈ మెడికల్ హెల్త్ చాలెంజ్ ప్రోగ్రాంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతులలోనే ఉందన్నారు. గుండె జబ్బులు పెరగడానికి మారుతున్న జీవనశైలి , స్థబ్ధమైన యాంత్రిక జీవన పెరిగిన మానసిక ఒత్తిడి, సమయానికి ఆహారం తీసుకోక పోవడం, అధికంగా బరువు పెరగడానికి కారణమన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం వల్ల గుండె జబ్బులను నివారించుకోవచ్చన్నారు. సత్తుపల్లిలో జరుగుతున్న మెడికల్ హెల్త్ చాలెంజ్ ప్రోగ్రాం కార్యక్రమం మిగతా డిపోలకు ఆదర్శంకావాలన్నారు. 100 శాతం మంది ఆర్టీసీ సిబ్బంది మెడికల్ పరీక్షలు చేయించుకోవడం సంతోకరమన్నారు. ఇందుకు కారణమైన ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మిని అభినందించారు. ఈ కార్యమంలో అసిస్టెంట్ మేనేజర్‌పి. విజయశ్రీ, ఏఎంఎఫ్ వెంకట నారాయణ, ఆఫీస్ సూపరిండెంట్ డా. సుప్రజ, టెక్నిషియన్స్ ధనలక్ష్మి, హుస్సేన్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ముత్యాలరావు పాల్గొన్నారు.

## అటవీశాఖకు చెందిన ద్విచక్ర వాహనం దగ్ధం

### - గుర్తు తెలియని వ్యక్తుల పనా..? లేక మరేమైనా..?



*పెనుబల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బ్రహ్మలకుంట అటవీ ప్రాంత శివారులో శుక్రవారం రాత్రి అటవీశాఖకు చెందిన ద్విచక్ర వాహనాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. బ్రహ్మలకుంట అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు శుక్రవారం రాత్రి వన్యప్రాణులను వేటాడేందుకు విద్యుత్ తీగలు అమర్చారని, సంబంధిత సెక్షన్ ఆఫీసర్ కాళీకి సమాచారం రాగా, హుటాహుటీన తన బేస్ క్యాంప్ సిబ్బందితో అటవీప్రాంతంలోకి వెళ్ళి, వన్య ప్రాణులకు అమర్చిన విద్యుత్ తీగలను తొలగిస్తుండగా, సిబ్బందిలోని శివ అనే వ్యక్తికి బండి దగ్ధమవుతున్న విషయాన్ని ఫోన్ ద్వారా తెలియగా, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే పూర్తిగా దగ్ధమైన వాహనాన్ని పరిశీలించి, స్థానిక వియం. బంజర్ పోలీస్‌లకు సమాచారం అందించారు. దగ్ధమైన వాహనం అటవీ ప్రాంతానికి కొంత దూరంలో ఉండటంతో బండి పూర్తిగా దగ్ధమైంది. అయితే వన్య ప్రాణుల కోసం విద్యుత్ తీగలు అమర్చిన వేటగాళ్ళ పనా..? లేక మరేమైనా ఇతర కారణాలతో ద్విచక్ర వాహనాన్ని దగ్ధం చేశారా..? అనే కోణంలో పోలీస్‌లు, ఫారెస్ట్ సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

## పల్లె దవాఖానాను సందర్శించిన జడ్పీటిసి దిరిశాల

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 2*



మండలంలోని ముద్దునూరులో పల్లె దవాఖానాను తల్లాడ జడ్పీటిసి దిరిశాల ప్రమీల శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పల్లెల్లో కూడా దవాఖానాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యులు అందుబాటులో ఉంటారని సకాలంలో వైద్యసేవలు పొంది ఉచితంగా మందులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తెరాస పార్టీ జోనల చైర్మన్ దిరిశాల దాసురావు, తెరాస గ్రామ నాయకులు కట్టమూడి శ్రీనివాసరావు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.




## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మట్టా



*కల్లూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త*

కల్లూరు మేజర్ పంచాయితీ, పుల్లయ్య బంజర్ రోడ్డులో శుక్రవారం జరిగిన బొడ్డు ప్రసాద్ సోదరి నిశ్చితార్ధ వేడుకలో ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి కాటేపల్లి కిరణ్‌కుమార్, ఉబ్బన శ్రీనివాసరావు, ఆళ్ళకుంట నరసింహారావు, ఎనుముల రాము, తూము నరసింహారావు, బత్తుల రామారావు, బొడ్డు కృష్ణ, బొడ్డు స్వామి, మట్టా యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి



*కల్లూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త*

రైతులు ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి పథకంలో లబ్దిపొందాలంటే రైతులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రూప రైతులను కోరారు. మండల పరిధిలోని ఇంకను ఈకెవైసి చేయించుకోకుండా ఉన్న వారు 3500 మంది ఉన్నారని, వారందరూ ఆధార్‌కార్డు పట్టాదార్ పాస్‌బుక్ ఫోన్ నెంబర్ ఖాతా బుక్ తీసుకుని రైతు వేదికలలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారుల వద్దకు వెళ్ళాలని రూప తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులతో కల్లూరులోని రైతు వేదికలో సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరితగతిన ఈకెవైసీ ఆన్‌లైన్ అనుసంధానం చేయించాలని ఎఈఓలకు సూచించారు. ఈ కార్యక్రమానికి రైతులు అందరూ సహకరించాలని కోరారు. లేనిచో త్వరలో పిఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాలో పడవని ఆమె తెలిపారు. రెండో పంట సాగుకు సహాయార్ధమై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యకమ్రంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## శీలం వెంకటేశ్వర్లు మృతిపట్ల ఎమ్మెల్యే సండ్ర సంతాపం

*కల్లూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త*

కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని ఖాన్‌ఖాన్‌పేటకు చెందిన శీలం వెంకటేశ్వర్లు (55) గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం రాత్రి వారి నివాస గృహానికి వెళ్ళి భౌతికకాయాన్ని సందర్శించి, శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చంద్రరావు, జట్పీ, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, నాయకులు మేకల కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉబ్బన వెంకటరత్నం, నీలాద్రి డైరెక్టర్ బానోతు బాలు, నాయ్యవాది పప్పుల రత్నాకర్, ఎఎంసి డైరెక్టర్ కట్టా అర్లప్ప, పాలడుగు శంకర్‌రావు, వార్డు సభ్యులు సైదా, నాయకులు మెరుగు కాళిదాసు, ఏనుగుల అంజి, రాజబోయిన శ్రీనివాసరావు, చింతకాయల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# డీసీసీబీలో ముచ్చటగా మూడో సారి చోరీ యత్నం

**బ్యాంక్‌ను సందర్శించిన చైర్మన్ కూరాకుల**

**ఆందోళనలో ఖాతాదారులు**

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**

తిరుమలాయపాలెంలోని డీసీసీబీ ( జిల్లా కేంద్ర సహకార బ్యాంక్)లో గుర్తు తెలియని దొంగలు చోరీయత్నం చేసి విఫలమైన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. మేనేజర్ స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం యధావిధిగా విధులకు హాజరైన బ్యాంక్ సిబ్బంది బ్యాంకు భవనం వెనుక వైపు ఉన్న ద్వారాం తలుపులు తెరచి ఉండటాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఏఎస్ఐ రాఘవయ్య తన సిబ్బందితో కలిసి బ్యాంకును సందర్శించి సంఘటనను కూసుమంచి సీఐ సతీష్‌కి తెలియచేయగా ఆయన క్లూస్ టీంతో కలిసి బ్యాంక్‌ను పరిశీలించారు. ఇదిలా ఉండగా ఇదే బ్యాంకులో గతంలో ఓసారి నాలుగురోజుల క్రితం మరోసారి బ్యాంకు వెనుక బాగంలోని కిటికీలను, ఇనుపరాడ్లతో పగలగొట్టి లోనికి ప్రవేశించి తలుపులను పగలగొట్టి లోనికి ప్రవేశించి స్ట్రాంగ్ రూమును తెరిచేందుకు లాకర్లను తీసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఖాతాదారులు





ఆభరణాలను వ్యవసాయ భూమి పట్టా పుస్తకాలను, నగదును బ్యాంక్ లాకర్లలో ఉంచుతారు. వరుస సంఘటనలతో ప్రభుత్వ రంగ బ్యాంకులపై ఖాతాదారులు నమ్మకం కోల్పోయి ప్రైవేట్ బ్యాంకుల వైపు మళ్ళేళ్ళ అవకాశం ఉంది. ఇప్పటికే పలుమార్లు చోరీ యత్నం జరిగినా బ్యాంక్ అధికారులు వాచ్‌మ్యాన్ నియమించడం లేదని ఖాతాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- పోలీస్ స్టేషన్‌కి కూతవేటు దూరంలో బ్యాంక్..**

పోలీస్ స్టేషన్‌కి కూతవేటు దూరంలో ఉన్న బ్యాంకులో ముచ్చటగా 3వ ఆసరి దొంగలు చేసిన చోరీ యత్నం పోలీసులకు సవాల్‌గా



మారింది. రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో మండలం లోని పలు దేవాలయాలు, దుకానాలు, బ్యాంకులు, నివాస గృహాల్లో దొంగలు చోరీలకు పాల్పడ్డారు.

**- డీసీసీబీ చైర్మన్ కూరాకుల సందర్శన**

చోరీ సంఘటన గురించి తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బ్యాంక్‌ను సందర్శించి చోరీ సంఘటను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి నగదు చోరీ జరగలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల్‌కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్నాధరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కందాళ

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి పోలీస్ అధికారిగా నిలిచిన యల్మారెడ్డి జగన్నాధరెడ్డి సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. ఏలువారిగూడెం గ్రామంలో నిర్వహించిన రిటైర్డ్ అడిషనల్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ యల్మారెడ్డి జగన్నాథ్‌రెడ్డి 3వ వర్థంతిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విధుల్లో అంకిత భావంతో పనిచేసి తన వద్దకు వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజల అభిమానాలను పొంది తమ పోలీస్‌గా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. తొలుత ఏలివారిగూడెం గ్రామ పంచాయితీలో నూతనంగా ఏర్పాటు చేసిన



జగన్నాధరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవవరం దేవేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మూడేళ్లుగా మంచానికే పరిమితం

*- మూడు ఆపరేషన్లు... రూ.10 లక్షలు ఖర్చు చేసిన కుటుంబ సభ్యులు- సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధిత కుటుంబం*

**చంద్రుగొండ, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:**

మూడు సంవత్సరాలుగా మంచానికే పరిమితమైన యువకుడు మూడుసార్లు ఆపరేషన్‌కు గాను రూ.10 లక్షలు ఖర్చు చేసిన కుటుంబ సభ్యులు చివరకు సహాయం కోసం ఎదురుచూస్తున్న వైనంపై వార్తా ప్రత్యేక కథనం... వివరాల్లోకి వెళ్తే... చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామ పంచాయతీ శ్రీరాంపురం గ్రామానికి చెందని కాకాటి వెంకటేశ్వర్లు సన్నాఫ్ తిరుపతి అనే యువకుడు వైరా మండలం క్రీస్తుజ్యోతి కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. గత ఏడాది మార్చి 23న చదువుకొని పని నిమిత్తం ఖమ్మం బస్టాండ్‌లో కూర్చొని బస్‌కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఆర్టీసీ డ్రైవర్ అజాగ్రత్తగా బస్సు రివర్స్ చేస్తున్న క్రమంలో వెంకటేశ్వర్లు కాలుకు తగలడంతో హుటాహుటిన ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం చేరడంతో ఆస్పత్రికి చేరుకున్న కుటుంబ సభ్యులు చికిత్స అందిస్తున్న క్రమంలో అప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కరోనా విజృంభిస్తున్న క్రమంలో తెలంగాణ రాష్ట్రం మరుసటి రోజునే అంత లాక్‌డౌన్ ప్రకటించడంతో ఎక్కడ వారు అక్కడే ఇండ్లకే పరిమితమైన క్రమంలో వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల సొంత ఖర్చులతోనే ఆపరేషన్ చేసి ఇంటికి తరలించారు. మరికొద్ది నెలల్లో కాలు కట్టుకోకపోవడంతో మరోసారి ఆపరేషన్ చేసి వైద్యులు వెంకటేశ్వర్లును డిశ్చార్జ్ చేశారు. అది



కూడా విఫలం అవడంతో కుటుంబ సభ్యులు ఖమ్మంలో మరొక ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించారు. మూడుసార్లు ఆపరేషన్‌కు గాను సుమారు రూ.10 లక్షలకు పైగా అప్పు చేసి కుటుంబ సభ్యులు ఆపరేషన్ చేయించారు. మూడు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా కాలు సరిగా కట్టుకోకపోవడం ఆపరేషన్ చేసిన వద్ద రక్త స్రావంతో పాటు సీము రావడంతో ఏ పని చేయలేక మంచానికే పరిమితమైన కొడుకును చూసిన తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అదే గ్రామానికి చెందిన టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు సత్తి నాగేశ్వరరావు స్పందించి శుక్రవారం వెంకటేశ్వర్లును హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించి వైద్య ఖర్చులు కానీ తనవంతుగా ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు సహకారంతో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి వెంకటేశ్వర్లును ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. రెక్కాడితే కానీ డొక్కాడని తిరుపతి కుటుంబ సభ్యులు అందరూ కూలీ చేసిన



డబ్బులను వెంకటేశ్వర్లు వైద్యం కోసం ఖర్చు చేస్తున్నారు. ఇంట్లో అందరూ పని చేస్తున్నా తినడానికి బియ్యం లేక ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న కోట బియ్యం తింటూ కొడుకుకు వైద్యం చేపిస్తున్నామని కన్నీటి పర్యంతమైనారు. చేతికి అందిన కొడుకు కుటుంబానికి ఆసరాగా ఉంటాడనుకుంటే ఏ పని చేయలేక మంచానికే పరిమితమైన కొడుకును చూసుకుంటూ ఏడవని రోజు లేదంటూ తన దు:ఖం వెళ్లపూసుకున్నాడు.

**- నా కొడుకు వైద్యానికి సాయం చేయండి : తిరుపతి**

బస్సు ప్రమాదంలో కాలు విరిగి మూడు సంవత్సరాల్లో మూడు సార్లు ఆపరేషన్‌కు గాను అప్పులు చేసి వైద్యం చేయించినా పూర్తి స్థాయిలో నయం కాలేదని వైద్యులు తెలిపారు. వైద్యం అందించాలన్నా ఇప్పటికే ఊరిలో అందిన కాడికి అప్పులు తెచ్చి చేయించాను. ఇకపై నా అవయవాలు తప్పనా వద్ద ఏమీ లేవు. అందుకే నా కొడుకు వైద్యం చేయించాలని ప్రభుత్వం అయినా, రాజకీయ నాయకులైనా, స్వచ్ఛంద సంస్థలు అయినా ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నాం. సహాయం చేసే వారు 9347527190కు ఫోన్ చేసి సహాయం చేయాలని కోరారు.




## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే కందాళ



**నేలకొండపల్లి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త):**

నేలకొండపల్లి మండలంలో శుక్రవారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. తొలుతపైనంపల్లి గ్రామ సమీపం లోని ఎస్‌వివిస్ ఫంక్షన్‌హాల్ నందు జరుగుతున్న తిరుమలాపురం గ్రామ సర్పంచ్ భార్య సీతమ్మ, వెంకటేశ్వర్రావుల కుమార్తె నిశ్చితార్థ వేడుకలకు ఆయన హాజరై నూతన వధూవరులు రేవతి,శ్రీకాంత్‌నాయక్‌లను ఆశీర్వదించారు. అలాగే, పైనంపల్లి గ్రామం నందు నల్లాని హరనాధ్‌బాబు మనుమరాలు కోమల్‌సాయిని ఆయన ఆశీర్వదించారు. ఆతర్వాత గువ్వలగూడెం గ్రామం నందు ఇటీవల మృతి చెందిన ఈశ్వరప్రగడ రాజ్యలక్ష్మీ కుటుంబాన్ని ఆయన పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయంను అందచేసారు. అలాగే, బొక్కం సుశీల చిత్రపటంకు ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, సంబూరి సత్యనారాయణ, గాంధీ, మన్నేపల్లి రమేష్, బొల్లికొండ వెంకటనారాయణ, తుళ్ళూరి వెంకటేశ్వర్లు, జానకిరామారావు, షేక్.జానిమియా, షేక్.సైదా, రఫీ, ఆళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉంది



**తిరుమలాయపాలెం,డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ శుక్రవారం పేర్కొన్నారు. ఎర్రగడ్డ ప్రాథమికోన్నత పాఠశాలలోని 43మంది విద్యార్థులకు ఆధారం ఫర్‌యూ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. భారతదేశ భవిష్యత్తును మార్చే శక్తినేత బావి బారత పౌరులుగా విద్యార్థులు చేతిలో ఉందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. పాఠశాలలో త్రాగునీటి సమస్యను తెలుసుకుని ట్యాంక్, మోటార్‌ని సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, సీపీఐ సీనియర్ నాయకులు చింతలపూడి కృష్ణయ్య, పొలేపొంగు ప్రసాద్, పొలేపొంగు వెంకటేశ్వర్లు ,గుగ్గిళ్ళ లక్ష్మీనారాయణ, చంచు శేఖర్, గోవింద రమేష్, కుక్క వెంకన్న, చెరుకుపల్లి మధు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డికి నివాళులు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

మొరంపల్లి బంజర భవన నిర్మాణ సంఘం యూనియన్ గౌరవ అతిథి సోము నాగిరెడ్డి హఠాత్మరణాన్ని చింతిస్తూ బంజార్ ఆఫీసులో నాగిరెడ్డి పార్థివదేహం వద్ద యూనియన్ కార్మికులు ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్మిక జిల్లా సంఘం నాయకులు వెర్పుల మల్లికార్జున్, యూనియన్ గౌరవఅధ్యక్షులు అలవాల సీతారాంరెడ్డి, యూనియన్ సలహాదారుడు వెంకటేశ్వరనాయుడు, యూనియన్ అధ్యక్షులు బత్తుల వెంకట్రావు, సెక్రటరి బజార్ బీరెల్లి కనకారావు, మోహన్‌రెడ్డి, వెంకటకృష్ణ, లక్ష్మయ్య, చందు కార్మికులు పాల్గొన్నారు.

# ఆస్పత్రులు అన్ని వేళల్లో శుభ్రంగా ఉంచాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్

*కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:* ఆస్పత్రులు అన్ని వేళల్లో నీట్‌గా ఉంచాలని జిల్లా కలెక్టరన దురిశెట్టి అనుదీప్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బయోమెట్రిక్ హాజరు, సిబ్బంది సమయ పాలన పాటించడం, పారిశుధ్య కార్యక్రమాలు, పరిశుభ్రత తదితర కార్యక్రమాలపై వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్య విధాన పరిసత్ ఆస్పత్రుల్లో బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. ప్రసూతి వైద్యులతో పాటు ఇతర సిబ్బందిని కూడా నియమించుకున్నామని, సిబ్బంది కొరత తీరిందని అన్నారు. అన్ని సీహెచ్‌సీల్లో మరమ్మతు పనులు ఈ నెల 12వ తేదీ వరకు



పూర్తి చేయాలని చెప్పారు. సిబ్బంది కొరత తీరింది కాబట్టి ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగాలని హెచ్చరించారు. గర్భిణీలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహణలో తప్పుడు నివేదికలు ఇవ్వొద్దని చెప్పారు. రక్తహీనతను గమనించకపోవడం వల్ల మరణాలు సంబవిస్తున్నాయని చెప్పారు. ఈ సమావేవంలో డీఎంఈ ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావు, పర్యవేక్షకులు డాక్టర్ కుమారస్వామి, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, సీహెచ్‌సీల పర్యవేక్షకులు, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# కాలగర్భంలో నావిగేషన్ కెనాల్

**-కనుమరుగు అవుతున్న బ్రిటిష్ కాలం నాటి నావిగేషన్ కెనాల్**

**-నాడు కర్రతెప్పలు, లాంఛీలతో సందడిగా కాలువ**

**-అన్యాక్రాంతమవుతున్న ఇరిగేషన్ భూములు**

**-పూర్వవైభవం సంతరించుకునేనా ...?**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* నాడు బ్రిటిష్ కాలంలో ఇంజనీరింగ్ పనితనానికి నిదర్శనంగా నిలిచిన దుమ్ముగూడెం వద్ద ఉన్న నావిగేషన్ కెనాల్ కాలగర్భంలో కలిసి కనుమరుగు అవుతుంది. ఆ నావిగేషన్ కెనాల్ ద్వారా గతంలో కర్రతెప్పలు, లాంచీలు తిరుగుతూ సందడి వాతావరణం ఉండేది. కాలక్రమేణా ఇరిగేషన్ శాఖ అధికారులు నావిగేషన్ కెనాల్ నిర్వహణపై శ్రద్ధ చూపకపోవడంతో బ్రిటిష్ కాలంనాటి నావిగేషన్ కెనాల్ కనుమరుగు అవుతుంది. 1864వ సంవత్సరంలో బ్రిటిష్ హాయాంలో ఆనాటి ఇంజనీర్ సర్‌ఆర్థర్‌కాటన్ దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై ఆనకట్టును నిర్మించాడు. అప్పుడు దుమ్ముగూడెం వద్ద గోదావరిపై రవాణా సౌకర్యం కలిగేలా ఒక నావిగేషన్ కెనాల్‌ను నిర్మించారు. ఆ నావిగేషన్ కెనాల్‌పై హెడ్‌లాక్స్ వద్ద దిగువన టెయిల్‌పాండ్‌లాక్స్‌ను నిర్మించారు. నాడు రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో



తక్కువ ఖర్చుతో రాజమండ్రి వద్ద పేపర్‌మిల్లుకు అవసరమైన ముడిసరుకు వెదురు బొంగులను తెప్పలుగా కట్టి గోదావరి నదిపై తీసుకువెళ్తూ దుమ్ముగూడెం వద్ద ఆనకట్టు నిర్మించడంతో హెడ్‌లాక్స్ ద్వారా నావిగేషన్ కెనాల్‌లోకి ప్రవేశించి టెయిల్‌పాండ్ లాక్స్ ద్వారా మరలా గోదావరిలోకి తెప్పలు ప్రవేశించి రాజమండ్రి వెళ్తుండేవి. అలాగే రాజమండ్రి నుండి లాంచీల ద్వారా నిత్యావసర సరుకులు, గోదావరి మార్గంలో ఈ నావిగేషన్ కెనాల్ ద్వారా ఎగువన ఉన్న వెంకటాపురం, పేరూరు వెళ్తుండేవి. గోదావరి పరిసర ప్రాంతాల ప్రజల్లో లాంఛీ రేవులను నిర్మించి లాంచీల ద్వారా నిత్యావసర సరుకులు సరఫరా అవుతుండేవి. కాలక్రమేణా రోడ్డు మార్గాలు తయారవ్వడంతో జలమార్గం ద్వారా రవాణా తగ్గిపోయింది. 1986 వరకు ఈ నావిగేషన్ కెనాల్ ద్వారా లాంఛీలు, కర్రతెప్పలు తిరుగుతుండేవి. కాలక్రమేణా గోదావరి వరదలు, కెనాల్ మెంటినెన్స్ లేకపోవడంతో నావిగేషన్ కెనాల్ శిథిలావస్థకు చేరుకుంది. నాడు బ్రిటిష్ హయాంలో ఇంజనీరింగ్ పనితనానికి నిదర్శనంగా ఈ నావిగేషన్ కెనాల్ దర్శనమిస్తుంది. కాలక్రమేణా ఇరిగేషన్ శాఖ ఈ నావిగేషన్ కెనాల్ నిర్వహణ ,మరమ్మత్తులు నిర్వహించకపోవడంతో కాలగర్భంలో కలిసిపోయింది. నాడు దుమ్ముగూడెం హెడ్‌క్వార్టర్‌గా ఇరిగేషన్ శాఖలో సుమారు 30 నుండి 40 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తూ నావిగేషన్ కెనాల్‌కు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగిస్తూ శుభ్రపరిచేవారు. నేడు అటువంటి చర్యలు లేకపోవడం వలన కాలగర్భంలో కెనాల్ కలిసిపోయింది. టెయిల్‌ఫాండ్ వద్ద ఉన్న లాక్స్ మరమ్మత్తులకు నోచుకుని నీటి ప్రవాహంగా కొట్టుకుపోయాయి. అలాగే ఇరిగేషన్ శాఖకు చెందిన కొన్ని ఆస్తులు కూడా అన్యాక్రాంతం అవుతున్నాయి. హెడ్‌లాక్స్ నుండి టెయిల్‌ఫాండ్‌ల లాక్స్ వరకు సుమారు 3 కి.మీ మేర కరకట్ట ఎంతో పరిశుభ్రంగా ఉండేది. నేడు భారీ వృక్షాలు పెరిగి కాలగర్భంలో కలిసి పోయిందా అన్నట్లు దర్శనమిస్తుంది.

**-అన్యాక్రాంతమవుతున్న ఇరిగేషన్ భూములు**

దుమ్ముగూడెం వద్ద హెడ్‌లాక్స్ నుండి టెయిల్‌ఫాండ్ లాక్స్ వరకు ఉన్న ఇరిగేషన్ శాఖకు చెందిన భూములు అన్యాక్రాంత అవుతున్నాయి. టెయిల్‌ఫాండ్ సమీపంలో ఇరిగేషన్ శాఖ సరైన ఆలనా పాలనా లేక కొందరు భూములను ఆక్రమిస్తున్నారు. నాటి బ్రిటిష్ హయాం నుండి 1986 గోదావరి వరదల వరకు జలకళతో కళకళలాడిన నావిగేషన్ కెనాల్ నేడు కాలగర్భంలో కలిసి పోవడం పట్ల ఈ ప్రాంత ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అలాగే సందర్శకులు కూడా ఈ నావిగేషన్ కెనాల్‌ను సందర్శించి సేద తీర్చేవారు. ఏది ఏమైనా నావిగేషన్ కెనాల్ పూర్వవైభవం తీసుకురా వాలంటే ఇరిగేషన్ శాఖకు చెందిన ఉన్నతాధి కారులు దృష్టి సారించి నాడు బ్రిటిష్ కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# 78.34 శాతం ఓటరు ఆధార్ అనుసంధాన ప్రక్రియ

*కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:* జిల్లాలో ఓటరు ఆధార్ అనుసంధాన ప్రక్రియ 78.34 శాతం జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ అన్నారు. శుక్రవారం ఢిల్లీ నుంచి ముఖ్య ఎన్నికల అధికారి నితీష్ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నవంబర్ 9న ప్రకటించిన ఓటరు ముసాయిదా ప్రకారం ప్రకటించిన ఓటర్లు నుంచి ప్రత్యేక క్యాంపులు



నిర్వహించి అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 3,4 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు సవరణ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తిలు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతా ళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్,
కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్,
వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్
సెల్ : 8008003364
బ్యూరో చీఫ్
సెల్ : 9059102555